


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 33 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి ఆదివారం 6 అక్టోబర్ 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

# హైడ్రాకు చట్టబద్ధత

## ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోద ముద్ర

- జీహెచ్ఎంసీ చట్ట సవరణ 374(బి) సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్
- జీహెచ్ఎంసీ ఆస్తులు కాపాడే అధికారం ఇక ప్రభుత్వానికి
- ఇక మరింత దూకుడు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) ఆర్డినెన్స్‌కు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలిపారు. గవర్నర్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాళాల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చింది. తాజాగా హైడ్రా ఆర్డినెన్స్‌కు రాజ్ భవన్ నుండి ఆమోదం లభించడంతో ఇకపై హైడ్రా మరింత పవర్ ఫుల్‌గా మారనుంది. ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్ రావడంతో హైడ్రాకు ప్రత్యేక అధికారాలు సంక్రమించాయి. హైడ్రాకు చట్టబద్ధత లేదంటూ హైకోర్టులో ఇప్పటికే పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ క్రమంలో హైడ్రాకు చట్టబద్ధత లభించడం గమనార్హం. హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలపడంతో రానున్న ఆరు నెలల వ్యవధిలో అసెంబ్లీలో బిల్లు రూపంలో చర్చకు పెట్టి ప్రభుత్వం ఆమోదం పొందడం తప్పనిసరిగా మారింది.

## మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ... మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి

### బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచన



- మూసీ ప్రక్షాళన చేపట్టిన రేవంత్ ప్రభుత్వం
- మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ సర్కారు అండగా ఉంటుందన్న సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ బఫర్ జోన్ లో ఉన్నవాళ్లు ఆందోళన చెందవద్దని సూచన
- సూచనలు, సలహాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి

వివరాలు 2లో..

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల ఆక్రమణలు, మూసీ నది పరీవాహక ప్రాంతంలో ప్రక్షాళనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో దృష్టిసారించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, మూసీ పరీవాహక ప్రాంతంలో

## హైడ్రా, మూసీ ప్రక్షాళన మహా యజ్ఞం లాంటివి

### టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా , మూసి ప్రక్షాళన మహా యజ్ఞం లాంటివి.. అవి ఆగబోవని టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. హైడ్రా ఆపితే హైదరాబాద్ మరో వయనాడ్ అవుతుందన్నారు. హైడ్రా జిల్లాలకు విస్తరిస్తామని.. ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్ రావు .. మాట తప్పారని చెప్పారు. సవాలు విసిరి వెనక్కి తగ్గడంతో ఆయనపై గౌరవం తగ్గిందన్నారు మహేశ్ కుమార్. మూసీ సుందరీకరణపై

వివరాలు 2లో..

## సీఎం రేవంత్ మీద పరువు నష్టం దావా వేస్తా



**హైదరాబాద్ పెన్ పవర్:** త్వరలో సీఎం రేవంత్ రెడ్డి మీద పరువు నష్టం దావా వేస్తానన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇప్పటికే ఒక మంత్రి మీద కేసు వేశానని చెప్పారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాళ్లను ఎవరినీ వదిలిపెట్టబోనన్నారు. మోదీకే భయపడలేదు.. చిట్టి నాయుడికి భయపడతమా అని అన్నారు కేటీఆర్. కందుకూరు రైతు ధర్నాలో పాల్గొన్న కేటీఆర్.. పాలనలో రేవంత్ విఫలమయ్యారని విమర్శించారు. అన్ని వర్గాలను రేవంత్ మోసం చేశారని చెప్పారు. మూసీ

వివరాలు 2లో..

## గోవిందా ఏమీ గోల

### తిరుమల అన్న ప్రసాదంలో జెర్రీ.. భక్తుల ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:** ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవారి అన్న ప్రసాదంలో జెర్రీ తీవ్ర కలకలం రేపింది. శ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఓ భక్తుడు ఇవాళ (2024, అక్టోబర్ 5) భోజనం చేస్తుండగా అందులో జెర్రీ ప్రత్యక్షం అయ్యింది. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన భక్తుడు.. దీనిపై టీటీడీ అధికారులను నిలదీశాడు. అన్న ప్రసాదంలో జెర్రీ రావడంపై శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో.. తాజాగా శ్రీవారి అన్న ప్రసాదంలో జెర్రీ

వివరాలు 2లో..

## హర్యానాలో ముగిసిన పోలింగ్.. 61 శాతంపైగా ఓటింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ప్రశాతంగా ముగిసింది. శనివారం (అక్టోబర్ 5, 2024) సాయంత్రం 5గంటల వరకు 61 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. వెయ్యి

వివరాలు 2లో..

## ఎగ్జిట్ పోల్స్ రిలీజ్.. కాంగ్రెస్ కూటమి వైపే జమ్మూ ఓటర్ల మొగ్గు

### ఎగ్జిట్ పోల్స్ రిలీజ్.. కాంగ్రెస్ కూటమి వైపే జమ్మూ ఓటర్ల మొగ్గు




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం మొత్తం ఉత్కం ఠగా ఎదురుచూసిన జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. జమ్మూ కాశ్మీర్‌లోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరగగా.. (2024, అక్టోబర్ 5) చివరి దశ పోలింగ్

వివరాలు 2లో..

## డిసెంబర్ 9 న పేదలకు ప్రభుత్వ భూములు పంచుతాం

### పేదలకు గుడ్ న్యూస్.. ప్రభుత్వ భూముల పంపిణీపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** డిసెంబర్ 9 న పేదలకు ప్రభుత్వ భూములు పంచుతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. త్వరలోనే భూమాతను తీసుకువచ్చి భూమి విషయంలో రైతుకు ఎలాంటి భయం లేకుండా చేస్తామని చెప్పారు. ఇవాళ నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం

వివరాలు 2లో..

## దేవీశరన్నవరాత్రి వేడుకల్లో ఢోలు వాయించిన ప్రధాని మోదీ..

- దేశవ్యాప్తంగా ఘనంగా దేవీశరన్నవరాత్రి వేడుకలు
- మహారాష్ట్ర పర్యటనకు వెళ్లిన ప్రధాని
- దీనిలో భాగంగా పోహరదేవీ ప్రాంతంలోని జగదాంబ ఆలయాన్ని సందర్శించిన మోదీ
- ఆలయంలో ఏర్పాటు చేసిన ఢోలు వాయించిన ప్రధాని



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాని నరేంద్ర మోదీ ఈ రోజు ఉదయం మహారాష్ట్ర పర్యటనకు వెళ్లారు. దీనిలో భాగంగా నాందేడ్ చేరుకున్న ఆయనకు బీజేపీ నేత అశోక్ చవాన్ స్వాగతం పలికారు. అనం తరం ప్రధాని నేరుగా

వివరాలు 2లో..

## ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబళ్ల కేశవరావు...?

- మావోయిస్టులకు చరిత్రలోనే అతి పెద్ద ఎదురుదెబ్బ
- దండకారణ్యంలో భారీ ఎన్ కౌంటర్
- 36 మంది నక్సల్స్ మృతి
- మృతుల వివరాలు వెల్లడించాలంటూ ఏపీ పౌర హక్కుల సంఘం డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** మావోయిస్టు పార్టీ చరిత్రలోనే అత్యంత భారీ నష్టం జరిగింది. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మొన్న 33 మంది మావోయిస్టులు మృతి చెందగా... నిన్న మరో ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. దాంతో, మరణించిన మావోయిస్టుల సంఖ్య 36కి పెరిగింది. నిన్న మధ్యాహ్నం నుంచి దంతెవాడ–నారాయణపూర్ సరిహద్దుల్లోని దండకారణ్యంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. మరణించిన మావోయిస్టులంతా పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందినవారని తెలుస్తోంది. మృతుల్లో మావోయిస్టు పార్టీ

వివరాలు 2లో..

## తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ

హైదరాబాద్: తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ పండగని మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో (అక్టోబర్ 5) తెలంగాణ ఎలక్ట్రిసిటి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై.. మహిళా ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర

వివరాలు 2లో..



## నేను కేసీఆర్ ఫాంహౌస్ వద్ద దీక్ష చేపడతా

- రుణమాఫీ చేయలేదంటూ కాంగ్రెస్ సర్కారుపై హరీశ్ రావు విమర్శలు
- ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ ఇంటి ఎదుట ధర్నా చేస్తానని హెచ్చరిక
- ఏ ముఖం పెట్టుకుని హరీశ్ ఢిల్లీ వెళతాడంటూ జగ్గారెడ్డి ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:** రుణమాఫీ చేయలేదని అదేపనిగా విమర్శిస్తున్న హరీశ్ రావు తమ అగ్రనేత రాహుల్ గాంధీ ఇంటి ఎదుట దీక్ష చేస్తానంటున్నాడని, ఈ పరిస్థితికి కారణం మీరే అని తాను కేసీఆర్ ఇంటి ఎదుట దీక్ష చేపడతానని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలను నిండా ముంచాడని, ఇప్పుడు హరీశ్ రావు ఏ ముఖం పెట్టుకుని ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తాడని జగ్గారెడ్డి మండిపడ్డారు. మల్లన్న సాగర్ రైతుల వీపులు పగులగొట్టింది ఎవరు? ఖమ్మం రైతులకు బేడీలు వేసింది ఎవరు?... అప్పుడు హరీశ్ రావు ఏం చేస్తున్నారు? అంటూ నిలదీశారు. రైతుల కడగండ్లకు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# వారసత్వ రాజకీయాలతో తమిళీయులు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మూడు రోజుల కిందట చేపట్టిన మంత్రివర్గ విస్తరణపై ఆ రాష్ట్రంలోనూ, బయటా పెద్దయెత్తున చర్చ సాగుతోంది. ఐదేళ్ల క్రితమే రాజకీయరంగ ప్రవేశం చేసిన ఉదయనిధికి ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టడం, మనీ లాండరింగ్ కేసులో జైలుకు వెళ్లి, బెయిల్‌పై తిరిగి వచ్చిన మాజీ మంత్రి సెంథిల్ బాలాజీకి మళ్లీ కీలకమైన శాఖలు అప్పగిస్తూ మంత్రివర్గంలోకి తీసుకోవడం ఈ రెండు నిర్ణయాలూ తమిళనాట అగ్గిరాజేస్తున్నాయి. 1949లో అన్నాదురై ప్రారంభించిన ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ వజ్రోత్సవ సంవత్సరంలోకి అడుగిడిన తరుణంలో చోటుచేసుకున్న ఈ తాజా పరిణామాల పట్ల పార్టీలోనూ అసంతృప్తులు లేకపోలేదు. కాకపోతే అగ్రనేత, ముఖ్యమంత్రి స్టాలిన్‌కు భయపడి ఎవరూ పెదవి విప్పడం లేదు. ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడిఎంకె తన ఆగ్రహాన్ని వెలిబుచ్చుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకె పతనానికి ముందస్తు సూచికగా ఉదయనిధి నియామకాన్ని అభివర్ణించింది. నలభైఆరేళ్ల ఉదయనిధి పార్టీలో తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తూ, ముందుగా ఉప ముఖ్యమంత్రి పదవిని అంది పుచ్చుకున్నారు. ఎంకె స్టాలిన్ సైతం ముఖ్యమంత్రి కావడానికి ముందు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం సొంతం చేసుకున్న అనంతరమే ఆయనకు కరుణానిధి ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారు. ఉదయనిధి విషయంలో స్టాలిన్ అంత సమయం తీసుకోలేదు. సినిమాల్లో హీరోగా, నిర్మాతగా కొనసాగుతున్న సమయంలోనే కుమారుడి చేత రాజకీయ అరంగేట్రం చేయించారు. 2021 ఎన్నికల్లో ఎంఎల్ఏగా గెలిచిన తనయుడికి ఆ మరుసటి సంవత్సరమే యువజన సంక్షేమం, క్రీడల అభివృద్ధి శాఖ మంత్రిని, తాజాగా ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టి, కుటుంబ వారసత్వ రాజకీయాల పునాదులను పటిష్టం చేస్తున్నారు. సెంథిల్ బాలాజీ విషయానికొస్తే, అన్నాడిఎంకె ప్రభుత్వం లో రవాణా మంత్రిగా పనిచేస్తున్న సమయంలో ఉద్యోగ నియామకాల విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు ఆయనపై కేసు నమోదైంది. 2021లో సెంథిల్ డిఎంకెలో చేరి, కరూర్ నియోజకవర్గంనుంచి గెలిచి విద్యుత్ శాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టారు. గత ఏడాది జూన్ నెలలో ఇడి అధికారులు దాడులు నిర్వహించి, సెంథిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. గత పదహారు నెలలుగా జైలులోనే ఉన్న సెంథిల్‌కు సుప్రీం కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో అరెస్టయి, జైలుకు వెళ్లొచ్చిన సెంథిల్‌కు బెయిల్ రావడమే పరమానందంగా, అది తాము సాధించిన విజయంగా డిఎంకె నేతలు భావించడాన్ని చూసి జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇది చాలదన్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ మరో అడుగు ముందుకేసి, సెంథిల్‌ను మళ్లీ మంత్రివర్గంలోకి తీసుకుని, కీలకమైన పోర్టుఫోలియోలు అప్పగించారు. సెంథిల్ మొదటి నుంచీ వివాదాస్పద వ్యక్తిగానే పేరు గడించారు. ఆయనపై గతంలోనూ ఎన్నో కేసులు నమోదయ్యాయి. అయినా స్టాలిన్ ఆయనకు మంత్రిపదవి కట్టబెట్టడంతో పార్టీలో అసంతృప్తి రాజుకుంటోంది. మన దేశంలో కుటుంబ వారసత్వ రాజకీయాలకు, ప్రాంతీయ పార్టీలకూ మధ్య అవినాభావ సంబంధం ఉంది. సమాజ్ వాదీ, నేషనల్ కాన్ఫరెన్స్, తెలుగుదేశం.. ఇలా అనేక ప్రాంతీయ పార్టీలు వారసులకు పగ్గాలు అప్పగించడం చూస్తూనే ఉన్నాం. డిఎంకె సైతం ఇందుకు ఏమాత్రం తీసిపోలేదనడానికి ప్రస్తుత పరిణామాలే సాక్ష్యం. మరో రెండేళ్లలో, 2026లో తమిళనాడుకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈలోగా డిఎంకెలో చోటుచేసుకున్న తాజా పరిణామాలు పార్టీకి కీడు చేసే ప్రమాదం ఉందని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తమిళిగ వెట్రి కళగం పేరిట పార్టీ పెట్టి రాజకీయ అరంగేట్రం చేసిన ప్రముఖ సినీ నటుడు, హీరో విజయ్ నుంచి ప్రధాన పార్టీలైన డిఎంకె, అన్నాడిఎంకెలకు గట్టి పోటీ ఎదురయ్యే పరిస్థితి ఉంది. ఆయన వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో, గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ, మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ డిఎంకె తరఫున ప్రచార బాధ్యతలు నిర్వహించిన ఉదయనిధికి, ఉప ముఖ్యమంత్రి హోదాలో రాగల అసెంబ్లీ ఎన్నికలను, విజయ్ ప్రభంజనాన్నీ ఎదుర్కోవడం కతి మీద సామే. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి దేశం యావత్తు దృష్టినీ ఆకర్షించడం మినహా, ఇంత వరకూ మంత్రిగా సాధించినదేమీ లేదన్న విమర్శకుల నోళ్లను ఉదయనిధి ఎలా మూయిస్తారో వేచిచూడాల్సిందే.

# మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ... మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి

- మొదటి పేజీ తరువాయి

ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారు, ఇప్పుడు తమ ఇళ్లను కోల్పోనున్నారు. వారిలో నెలకొన్న ఆందోళనలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించారు.

ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మూసీ బఫర్ జోన్ లో ఉన్నవాళ్లు ఆందోళన చెందవద్దని సూచించారు. మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరదల నుంచి రక్షించేందుకే మూసీ ప్రక్షాళన చేపడుతున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులకు రూ. 10 వేల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. "పాలనలో తమకు పదేళ్ల అనుభవం ఉందని బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోంది. మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ, మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి... రండి, అందరం కూర్చుని మాట్లాడుదాం... పేదల కోసం ఏం చేయగలమో చర్చిద్దాం.

జీవితాంతం కష్టపడిన సొమ్ముతో కొనుక్కున్న ఆస్తి కోల్పోతే పేదలకు తప్పకుండా దుఃఖం ఉంటుంది... ఆ విషయం నాకు తెలియదా? భూమి బద్దలై చచ్చిపోతే బాగుండు అనేంతగా పేదలకు బాధ ఉంటుంది. 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నాను... పేదల బాధ ఎలా ఉంటుందో తెలియకుండానే ఇంత దూరం వచ్చానా?

ఇప్పుడు ఫాంహౌస్ లను కాపాడుకునేందుకు పేదలను రెచ్చగొడుతున్నారు. పేదలను రెచ్చగొట్టడం కాదు... ఆక్రమణలపై ఏం చేద్దామో సూటిగా చెప్పండి" అంటూ బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1,500 కోట్లు ఉన్నాయని, బీఆర్ఎస్ చేసిన దోపిడీలో 10 శాతం తిరిగి ఇచ్చినా పేదలు బాగుపడతారని పేర్కొన్నారు.

# డిసెంబర్ 9 న పేదలకు ప్రభుత్వ భూములు పంచుతాం

- మొదటి పేజీ తరువాయి

నెల్లికల్ గ్రామంలో నిర్వహించిన భూమాత సర్వే పైలెట్ ప్రాజెక్టు స్కీమ్ లో భాగంగా మాజీ సీఎల్పీ లీడర్ కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నిరుపేదల జీవితాల్లో మార్పు కోసం రాష్ట్రంలో ఇందిరమ్మ అమలు చేస్తామని చెప్పారు. 'తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశాం. ఇక్కడి రైతుల సమస్యలను పరిష్కారించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తం. ధరణి పోర్టల్‌తో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఆటలు ఆడింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణినీ బంగాళా ఖాతంలో వేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారు. త్వరలోనే ప్రజలకు అనువైన ఆర్ఓఆర్ చట్టం అమలు చేస్తం. ఈ చట్టాల విషయంలో ప్రతిపక్ష పార్టీల సలహాలు సూచనలు స్వీకరిస్తాం. గత ప్రభుత్వ తప్పిదలా వల్ల భూమి లేకున్నా పాస్ బుక్‌లు సృష్టించి రైతు బంధు తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన రైతులకు లబ్ధి జరుగుతుంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

**సాగర్‌కు 5 వేల ఇందిరమ్మ ఇళ్లు**

నాగార్జున సాగర్ నియోజక వర్గానికి 5 వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. తిరుమలగిరి సాగర్ మండలంలో 4300ఎకరాల్లో 1300 మంది రైతులకు పట్టాలు ఉన్న భూమి లేదని ప్రభుత్వ గుర్తించిందన్నారు. అటవీ భూములు అధికంగా ఉన్నాయని, అసలు రైతులకు న్యాయం జరగడం లేదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఫారెస్ట్, రెవెన్యూ శాఖల మధ్య వివాదం ఉన్న భూముల సమస్యలు పరిష్కారం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ

- మొదటి పేజీ తరువాయి

ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ మన ప్రకృతి పండుగ అన్న సీతక్క.. ఆడపడుచులు, కొత్తగా పెళ్లి అయిన అమ్మాయిలు అమ్మగారి ఇంటికి వచ్చే ఆడవాళ్ల పండుగని అన్నారు. మనం ఎంత పెద్ద స్థాయిలో ఉన్న మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు మన పండుగలను , సంస్కృతిని అందించాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఘనంగా బతుకమ్మ ఏర్పాట్లు చేశారని కొనియాడారు.

# సీఎం రేవంత్ మీద పరువు నష్టం దావా వేస్తా

- మొదటి పేజీ తరువాయి

బ్యూటీఫికేషన్ కాదు..లూటిఫికేషన్ అని సెటైర్ వేశారు. రేవంత్ రెడ్డి కళ్లు శాంతిస్తాయంటే..తమవి కూలగొట్టు కానీ పేదల జోలికి మాత్రం వెళ్లొద్దన్నారు కేటీఆర్. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కొడంగల్ లోని రెడ్డి కుంటలో ఉన్న ఆయన ఇల్లును ముందు కూల్చాలన్నారు. పైసల పిచ్చి ఉంటే నాలుగు కోట్ల మంది చందాలు వసూలు చేసి రేవంత్ కు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు కేటీఆర్. ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చడానికి కోమటి రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు కేటీఆర్. మూసీ కంపు అంతా సీఎం నోట్లోనే ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కడతా అంటే కాంగ్రెస్ కు ఓట్లు చేశారు కానీ.. కులగొడతా అంటే ఓట్లు వేయలేదన్నారు. ఆరు గ్యారంటీల హామీలకు పైసలు లేవు

కానీ మూసీ సుందరీకరణ చేస్తారంటా అంటూ సెటైర్లు వేశారు కేటీఆర్. మూసీ సుందరీకరణతో కాంగ్రెస్ నేతలు కమీషన్లు కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పథకాలు అమలు చేస్తే కమీషన్ రాదని... అందుకే మూసీ ప్రక్షాళన అంటున్నారని విమర్శించారు కేటీఆర్.

# హర్యానాలో ముగిసిన పోలింగ్.. 61 శాతంపైగా ఓటింగ్

- మొదటి పేజీ తరువాయి

27 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8న జరగనుంది. శనివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఎన్నికల సంఘం జిల్లాల వారీగా ఓటింగ్ శాతం నమోదు చేసింది. పాల్వాల్‌లో అత్యధికంగా 27.94 శాతం, పంచకులలో అత్యల్పంగా 13.46 శాతం నమోదయ్యాయి. ఈ ఎన్నికల్లో సైనీ, హుడా, ఒలింపిక్ రెజ్లర్ వినేష్ ఫోగట్, %జీబీ% దుష్యంత్ చౌతాలా వంటి ప్రముఖ అభ్యర్థులతో సహా మొత్తం 1,027 మంది అభ్యర్థలు తమ భవితవ్యాన్ని పరీక్షించుకున్నారు. దశాబ్ద కాలం తర్వాత రాష్ట్రంలో మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. హర్యానా సీఎం నయాబ్ సింగ్ షైనీ, కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఒలింపిక్ పతక విజేత మను భాకర్, ప్రతిపక్ష నేతలు భూపిందర్ సింగ్, కుమారి సెల్జా, రణదీప్ సింగ్ సూర్జేవాలా వంటి ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. హర్యానా రాష్ట్రంలో 2కోట్ల03లక్షల54వేల350 మంది ఓటర్లు ఉన్నారు. 20వేల 632 పోలింగ్ బూత్ లలో పోలింగ్ నిర్వహించనున్నారు. 1,027 మంది అభ్యర్థుల్లో 101 మంది మహిళలు, 464 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.

# దేవీశరన్నవరాత్రి వేడుకల్లో ఢోలు వాయించిన ప్రధాని మోదీ..

- మొదటి పేజీ తరువాయి

పొహరదేవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఉన్న జగదాంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడి మూలవిరాట్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మోదీ.. ఆలయంలో ఏర్పాటు చేసిన ఢోలు మోగించారు. ఆ తర్వాత సంత్ మహారాజ్, రామ్‌రావ్ మహరాజ్ సమాధి అయిన చోటును సందర్శించి నివాళులు అర్పించారు.

ఇక దేశవ్యాప్తంగా దేవీశరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్న విషయం తెలిసిందే. గడిచిన మూడురోజులుగా దేశవ్యాప్తంగా అమ్మవారి ఆలయాల్లో ఉత్సవాలు జరుగుతున్నాయి. దీంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

# హైడ్రా, మూసీ ప్రక్షాళన మహా యజ్ఞం లాంటివి

- మొదటి పేజీ తరువాయి

డీపీఆర్ సిద్ధం కాలేదు అపుడే నిధులు ఎలా మళ్లిస్తారని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికాలో చదివాడా లేదా సర్టిఫికెట్ కొన్నాడా..? అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పై కోపంతోనే మంత్రి కొండా సురేఖ మాట్లాడారు.. పీసీసీ సూచనతో ఆమె తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నారని చెప్పారు. త్వరలో నామినేటెడ్, పార్టీ పదవుల భర్తీ ఉంటుందన్నారు మహేశ్ కుమార్ గౌడ్. రాష్ట్ర మంత్రి వర్గంలో నిజామాబాద్ జిల్లాకు త్వరలో చోటు దక్కుతుందన్నారు.

# నేను కేసీఆర్ ఫాంహౌస్ వద్ద దీక్ష చేపడతా

- మొదటి పేజీ తరువాయి

కేసీఆర్, హరీశ్ రావు చేసిన తప్పులే కారణమని జగ్గారెడ్డి ఆరోపించారు. రుణమాఫీపై చర్చకు తాను సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పిస్తానని... మరి హరీశ్ రావు ఈ చర్చకు కేసీఆర్ ను ఒప్పించి తీసుకురాగలడా? అని ప్రశ్నించారు. సాంకేతిక కారణాల వల్లే కొందరికి రుణమాఫీ జరగలేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# ఎగ్జిట్ పోల్స్ రిలీజ్.. కాంగ్రెస్ కూటమి వైపే జమ్మూ ఓటర్ల మొగ్గు

- మొదటి పేజీ తరువాయి

కంప్లీట్ అయ్యింది. ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో సర్వే సంస్థలు, నేషనల్ మీడియా ఛానెల్స్ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. జమ్మూ కాశ్మీర్ ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపారనే అంచనాలను వెల్లడించాయి.

మెజార్టీ సర్వే సంస్థలు జమ్మూలో ఏ పార్టీకి అధికారం ఏర్పాటు చేయడానికి కావాల్సిన స్పష్టమైన మెజార్టీ రాదని.. హంగ్ ఏర్పడే ఛాన్స్ ఉందని అంచనా వేశాయి. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ అలయెన్స్ మెజార్టీ సీట్లు సాధిస్తాయని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వెల్లడించాయి. బీజేపీకి కానీ, కాంగ్రెస్ కూటమి గానీ జమ్మూ కాశ్మీర్ లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 46 సీట్ల మ్యాజిక్ ఫిగర్ చేరుకోలేవని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేశాయి. దీంతో జమ్మూలో ఏ పార్టీ జెండా రెపరెపలాడుతుందో తెలియాలంటే ఫలితాల తేదీ అక్టోబర్ 8 వరకు వెయిట్ చేయాల్సిందే మరీ.

**జమ్మూ కాశ్మీర్ (90) ఎన్నికల ఎగ్జిట్ పోల్స్:**

పీపుల్ పల్స్ సర్వే: బీజేపీ 23 నుండి 27 సీట్లు, కాంగ్రెస్, ఎన్సీ కూటమి 46 నుండి 50 సీట్లు, పీడీపీ 6 నుండి 12 సీట్లు, ఇతరులు 4 నుండి 6 సీట్లుదైనిక్ భాస్కర్ సర్వే: బీజేపీ 20- నుండి 25 స్థానాలు, కాంగ్రెస్, ఎన్సీ -అలయెన్స్ 35- నుండి 40 సీట్లు, పీడీపీ 4 నుండి -7 స్థానాలు, ఇతరులు 12 నుండి-16 సీట్లు

ఇండియా టూడే సీ ఓటర్ సర్వే: బీజేపీ 27 నుండి 32 స్థానాలు, కాంగ్రెస్, ఎన్సీ కూటమి 40 నుండి 48 సీట్లు, పీడీపీ 6 నుండి 12 స్థానాలు, ఇతరులు 6 నుండి 11 సీట్లు

రిపబ్లిక్ మ్యాట్రిక్: పీడీపీ 28, బీజేపీ 25, కాంగ్రెస్ 12, ఎన్సీ 15

# ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబళ్ల కేశవరావు...?

- మొదటి పేజీ తరువాయి

కార్యదర్శి నంబళ్ల కేశవరావు, దండకారణ్య రాష్ట్ర కమిటీ సభ్యులు తక్కల్లపల్లి వాసుదేవరావు ఉన్నట్టు భావిస్తున్నారు. వీరిద్దరూ సుదీర్ఘకాలంగా మావోయిస్టు ఉద్యమంలో కొనసాగుతున్నారు. వివిధ స్థాయిల్లో పనిచేసిన వీరిపై భారీ రివార్డులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, మృతుల వివరాలను వెంటనే వెల్లడించాలని ఏపీ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది.

# గోవిందా ఏమీ గోల తిరుమల అన్న ప్రసాదంలో జెర్రీ.. భక్తుల ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ప్రత్యక్షమవడంతో భక్తులు మండిపడుతున్నారు.

తిరుమల శ్రీవారి ప్రసాదాల్లో నాణ్యత పెంచామని.. అత్యంత పరిశుభ్రతగా టీటీడీ అన్న ప్రసాద కేంద్రాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఇవాళ (2024, అక్టోబర్ 5) ఉదయం తిరుమలలో చెప్పిన గంటల వ్యవధిలోనే శ్రీవారి అన్న ప్రసాదంలో జెర్రీ ప్రత్యక్షమవడంతో కావడం గమనార్హం. అన్న ప్రసాదంపెరుగులో జెర్రీ ప్రత్యక్షమైందని భక్తులు సిబ్బందికి తెలిపినప్పటికీ టీటీడీ స్టాఫ్ దురుసుగా ప్రవర్తించడంపై సీరియస్ అవుతున్నారు భక్తులు. శ్రీవారి భక్తుల ప్రాణాలతో టీటీడీ చలగాటమాడుతోందని భక్తులు ఫైర్ అవుతున్నారు. టీటీడీ అధికారుల నిర్లక్ష్యంతో భక్తులకు ఫుడ్ పాయిజన్ అయితే ఎవరూ సమాధానం చెప్తారంటూ భక్తులు మండిపడుతున్నారు. తిరుమల కొండపై ప్రక్షాళన మొదలుపెట్టామని ఓ పక్కా చంద్రబాబు చెబుతున్నారు.. ఇదిలా ఉండగానే అన్న ప్రసాదంలో జెర్రీ ప్రత్యక్షం కావడంతో ఈ ఘటనపై సీఎం ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి మరీ.

# మైలేజ్.. డ్యామేజ్...

**వరంగల్, అక్టోబరు 5, పెన్ పవర్:** ప్రస్తుతం తెలంగాణ రాజకీయం అంతా కొండా సురేఖ చుట్టూ తిరుగుతోంది. ఇటు కాంగ్రెస్.. అటు సినిమా ఇండస్ట్రీ నుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నా.. బీఆర్ఎస్ మాత్రం వ్యూహాత్మకంగా మౌనంగా ఉంది. దీంతో బీఆర్ఎస్‌కు పొలిటికల్ మైలేజ్.. కాంగ్రెస్‌కు డ్యామేజ్ అనే చర్చ జరుగుతోంది.కొండా సురేఖ.. ఒకప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫైర్ బ్రాండ్ లీడర్. కొండా ఫ్యామిలీ అంటే అదో రకమైన ఫీలింగ్ జిల్లా ప్రజలకు ఉండేది. కొండా దంపతులు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి వెళ్లినప్పుడు చాలామంది వ్యతిరేకించారు. అనేక రాజకీయ పరిణామాల మధ్యలో కొండా ఫ్యామిలీ మళ్లీ హస్తం గూటికి చేరింది. అందరూ అనుకున్నట్టే సురేఖ విజయం సాధించి.. మంత్రి కూడా అయ్యారు.ఇక్కడిదాకా అంతా బాగానే ఉన్నా.. అసలు సమస్య ఈ మధ్యే మొదలైంది. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మాజీమంత్రి బస్వరాజు సారయ్య కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. ఆయన ఇదే నియోజకవర్గం నుంచి గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రిగా పనిచేశారు. ఆయనకూ ఓ వర్గం సపోర్ట్ బాగా ఉంది. ఈ ఇద్దరు నేతలు ఒకే పార్టీలో ఉండటంతో చాలా రోజులుగా కోల్డ్ వార్ జరుగుతోంది.ఈ వార్ జరుగుతుండగానే.. కొండా ఫ్యామిలీ ప్రధాన అనుచరుడు ఒకరు వార్తల్లోకి ఎక్కారు. ఆయన పోరు పడలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలే ప్రభుత్వ పెద్దల వద్ద మొరపెట్టుకున్నారు. దీంతో సర్కారు ఇంటలిజెన్స్ అధికారుల నుంచి నివేదిక తెప్పించుకొని.. అతనికి ఉన్న సెక్యూరిటీని తొలగించింది. త్వరలోనే అతనిపై చర్యలుంటాయనే ప్రచారం జరుగుతోంది.సరిగ్గా ఈ సమయంలో.. కొండా సురేఖ కొత్త వివాదంలో చిక్కుకున్నారు. ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలియదు కానీ.. సినిమా ఇండస్ట్రీని టచ్ చేశారు. అది కూడా మామూలుగా కాదు. ఏకంగా సినిమా ఇండస్ట్రీ అంతా ఏకమయ్యేలా మంత్రి కామెంట్స్ ఉన్నాయి. దీంతో కొండా సురేఖ టాక్ ఆఫ్ ది తెలంగాణగా మారారు. పార్టీ తేరుకొని వివరణ ఇప్పించే ప్రయత్నం చేసినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.అక్కినేని నాగార్జున కోర్టు మెట్లెక్కి.. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఇష్యూ అత్యంత సున్నితమైంది కావడంతో.. కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా కొండా సురేఖతు సపోర్ట్ చేసేవారు లేకుండా పోయారు. ఏం మాట్లాడితే.. మన మెడకు ఏం చుట్టుకుంటుందోనని కాంగ్రెస్ పార్టీ నేతలే మాట్లాడుకుంటున్నట్టు తెలిసింది. అందుకే సైలెంట్‌గా ఉండటం బెటర్ అనే అభిప్రాయంలో ఉన్నట్టు.. వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే ఒకరు చెప్పారు.కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. కానీ.. ఆ విషయం పక్కకుపోయి.. సమంత– నాగచైతన్య విడాకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. దీంతో సినీ ప్రముఖులు అంతా ముక్తకంఠంతో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కానీ.. కేటీఆర్‌పై ఈ స్థాయిలో ఆరోపణలు చేసినా.. బీఆర్ఎస్ మాత్రం వ్యూహాత్మకంగా మౌనంగా ఉంది. గులాబీ నేతలు ఎక్కడా ఈ ఇష్యూ గురించి మాట్లాడటం లేదు.బీఆర్ఎస్ మౌనం కారణంగా.. ఇప్పుడు వివాదం అంతా సినిమా ఇండస్ట్రీ, కాంగ్రెస్ పార్టీ మధ్య నడుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా విషయంలో అనేక ప్రశ్నలను ఎదుర్కొంటుంది. నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చినప్పటి నుంచి ఇండస్ట్రీ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై కాస్త వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అప్పుడు
ఓ నిర్మాత ఇంట్లో కొందరు సినీ ప్రముఖులు భేటీ అయ్యి.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై చర్చించినట్టు వార్తలు వచ్చాయి.ఆ ఇష్యూ పూర్తిగా సమసిపోకముందే.. తాజాగా కొండా సురేఖ కామెంట్స్ అగ్గిలో ఆజ్యం పోసినట్టు అయ్యాయి. కూల్చివేత సమయంలో స్పందించని వారు కూడా ఇప్పుడు స్పందించి.. కొండా సురేఖ వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. అయితే.. ఈ వ్యవహారంలో మౌనంగా ఉండటమే తమకు మంచిదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పుడు ఏది మాట్లాడినా రాజకీయంగా నష్టం జరగవచ్చని బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు.మొత్తానికి కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్‌గా ఉన్న పొలిటికల్ ఫైట్ ఇప్పుడు సైడ్ టర్న్ తీసుకుంది. దీంతో బీఆర్ఎస్ రిలాక్స్ అవుతోంది. అటు గులాబీ పార్టీ కూడా నేతలకు గట్టి సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎవరు ఎంత రెచ్చగొట్టినా ఈ వ్యవహారంలో తలదూర్చవద్దని కీలక నేతలు వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. ఏం మాట్లాడినా.. చర్యలు తప్పవని హెచ్చరించినట్టు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# రైతు భరోసా అందకుండానే ముగిసిన సీజన్




**నిజామాబాద్, అక్టోబరు 5, పెన్ పవర్:** (రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం చేయిచ్చింది. వానాకాలం వ్యవసాయ సీజన్ ముగిసిపోయింది. అంటే సాగు భూముల్లో పంటల సాగు ముగిసింది. కానీ, ప్రభుత్వం నుంచి రైతులకు అందాల్సిన పంటల పెట్టుబడి సాయం రైతు భరోసా అందనేలేదు. అసలు జిల్లాల వ్యవసాయ శాఖకు ప్రభుత్వం నుంచి రైతు భరోసా విషయంలో ఎలాంటి ఆదేశాలు అందలేదు. తెలంగాణ కొత్త రాష్ట్రంలో 2014 లో తొలిసారి అధికారంలోకి వచ్చిన నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు సీజన్ల ( ఖరీఫ్, రబీ)కు రూ.10వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని రైతు బంధు పేరును అందించింది. నిరాటంకంగా కొనసాగింది. 2023 చివరన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టి 10 నెలలు గడిచిపోయినా.. ఇంతవరకూ నయా పైస రైతులకు పెట్టుబడి సాయంగా అందించలేదు. రైతుబంధు పేరును రైతు భరోసాగా మార్చి, రూ.5వేల స్థానే ఎకరాకు రూ.7500 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ.15000 అందిస్తామని ఎన్నికల హామీల్లో పేర్కొంది. రైతు రుణ మాఫీకే నిధులన్నీ హరించుకుపోవడంతో రైతు భరోసా డబ్బులు వేయేలేదేమోన్న అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. రైతు రుణ మాఫీలో తలమునకలైన బ్యాంకర్లు, చివరకు పంట రుణాలనూ సకాలంలో ఇవ్వలేక పోయారు. పంట రుణాలు అందక, ప్రభుత్వం నుంచి పంటల పెట్టుబడి కోసం అందాల్సిన రైతు భరోసా సాయం అందక చివరకు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద రైతులు అప్పులు చేసి పంటలు సాగుచేసుకున్నారని రైతు సంఘం నాయకులు చెబుతున్నారు.రైతు భరోసాకు సంబంధించి ప్రభుత్వం నుంచి తమకు ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కనీసం రైతు భరోసాకు సంబంధించిన సమాచారం కూడా లేదంటున్నారు. ఇపుడు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ పంటల సర్వే లో నిమగ్నమై ఉంది. పంటల సాగు వివరాలతో డిజిటల్ సర్వే పనులు నడుస్తున్నాయి. ఈ వివరాలన్నీ సేకరించాక ప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొంటున్నారు. రైతు భరోసాకు ఎలాంటి రైతులు అర్హులు అన్న అంశాన్ని తేల్చేందుకు ప్రభుత్వం మంత్రుల ఉప సంఘాన్ని కూడా నియమించింది. ఈ కమిటీ నియామకైన రెండు వారాలకే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని, ఆ నివేదిక అందాక అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇది జరిగి రెండు నెలల గడువు ముగిసినా.. ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. ఈ లోగా వ్యవసాయ సీజన్ ముగిసింది పోయింది. జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్లో 10.50 లక్షల పైచిలుకు ఎకరాల్లో పంటలు సాగుచేశారు. ఇందులో 5.40 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైతే, 5.10 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గత ప్రభుత్వ హయాంలోని గణాంకాల మేరకు 5.42 లక్షల పైచిలుకు రైతులకు పంటల పెట్టుబడి సాయం అందేది. అప్పటి లెక్కల ప్రకారం జిల్లాలో రెండు సీజన్లకు కలిపి రమారమి రూ.1250 కోట్లు రైతు బంధు కింద అందేది. ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు సీజన్లకు కలిపి ఎకరాకు రూ.10వేలు అందిస్తే అంత మొత్తం ఖర్చయ్యేది. ప్రస్తుతం ప్రభుత్వం ఎకరాకు రూ.7500 చొప్పున అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండు సీజన్లకు ఎకరాకు రూ.15000 ఖర్చు చేయాల్సి వచ్చేది. అంటే, రూ.1875 కోట్లు రైతు భరోసా సాయం అందాల్సి ఉండింది. కానీ, సీజన్ ముగిసిపోయినా ఎలాంటి సాయం అందకపోవడంతో ఆ మేర జిల్లా రైతాంగం నష్టపోయినట్టేనని అభిప్రాయపడుతున్నారు.

# ఎస్.ఎన్.పాల్ కు కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలి

**ఆ భూమిని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలి**

**కూటమి ప్రభుత్వానికి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి**

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేత**

**పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మానవతా వాది కాదని బి.వి.రామ్ విమర్శ**

**విశాఖపట్నం పెన్ పవర్: :** హిందూ వాదినని శారదా పీఠాధిపతిని అంటూ మోసం చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి కు గత ప్రభుత్వం కేటాయించిన భూమిని.. కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న భూమి ని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆన్లైన్ ద్వారా కూడా అప్లై చేసుకున్నారు. ఇదే అంశమై శనివారం.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు బి.వి.రామ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హిందూ మతం పేరుతో ప్రజల్ని నమ్మించి మోసం చేస్తున్న నయవంచకుడు ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) అని రామ్ ఆరోపించారు. అతను గత వైసీపీ ప్రభుత్వానికి తొత్తులా వ్యవహరించారని అన్నారు. అందుకే రామతీర్థంలో శ్రీరామ విగ్రహానికి శిరచ్ఛేదం జరిగినా కనీసం స్పందించలేదని ప్రస్తావించారు. ఈ క్రమంలోనే వైయస్ జగన్ సర్కారు ఎస్.ఎన్.పాల్ కు భీమిలిలో 15 ఎకరాల భూమిని ధార దత్తం చేసిందని పేర్కొన్నారు. తాజాగా తిరుపతిలో లడ్డు అపవిత్రమైందని వార్తలు వినవస్తున్న నేపథ్యంలో కూడా కనీసం ఆయన స్పందించలేకపోయారన్నారు. అందుకే ఈ విషయంలో స్పందించాలని, అసలు హిందువో కాదో స్పష్టం చేయాలని తాను 48 గంటల గడువు ఇచ్చినా హిందుత్వాన్ని నిరూపించ లేకపోయారన్నారు. ఈ క్రమంలోనే స్వరూపానందేంద్ర సరస్వతి హిందువు కాదని భావిస్తూ అతని పేరును ఎస్.ఎన్.పాల్ గా మార్చివేశానని పేర్కొన్నారు. ఏది ఏమైనా అతనికి భీమిలి లో కేటాయించిన 15 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉందన్నారు.

**జగన్ మానవతా వాది కాదు**

పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి తను మానవతా వాదినని చెపుతుండడాన్ని బీవీ రామ్ తప్పు పట్టారు. జగన్ నిజంగా మానవతా వాది అయితే..మణిపూర్ మారణ హోమంలో పెద్ద సంఖ్యలో క్రిస్టియన్స్ బాధితులుగా మారినప్పుడు జగన్ మానవత్వం ఏమైందని ప్రశ్నించారు. వైయస్ జగన్ సోదరి షర్మిల చెబుతున్న విధంగా ఆయన క్రిస్టియన్ అయినప్పటికీ మణిపూర్ అంశంలో స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. మరో వైపు చెల్లెలు సునీతను ఎందుకు క్షోభ పెడుతున్నారని, సొంత బాబాయ్ వివేకానంద హత్య కేసు లో దోషులను.. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా ఎందుకు గుర్తించ లేకపోయారని ప్రశ్నించారు.ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిసిన వారులో టిడిపి 8 వ వార్డ్ అధ్యక్షుడు సిహెచ్.గోపి తదితరులు పాల్గొన్నారు.

# అస్పియా మృతిపై స్పందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** పుంగనూరులో అస్ఫియా మృతికి గల కారకులను కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటరి ఎంపీ వెంకట మిథున్ రెడ్డి చిన్నారి అస్పియా కుటుంబీకులను పరామర్శించారు. చిన్నారిని హతమార్చిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఆయన తెలిపారు. పుంగునూరు పట్టణంలో ఇంతటి దారుణం ఎన్నడు జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అస్ఫియా మృతి రాష్ట్రవ్యాప్తంగా అందరి మనసులను కలచివేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు.చిన్నారి ఇంటిముందు ఆడుకుంటుండగా అదృశ్యమై 3 రోజులు గడిచిన ఒక్క సిసి ఫుటేజి కూడా పోలీసులు సేకరించకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషులను త్వరితగతిన గుర్తించకపోతే పోలీసుల అసమర్ధతపై తప్పకుండా స్పందిస్తామని ఆయన తెలిపారు.

# దొంగలు నీతులు చెబుతున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:** జగన్ ఇంట్లో ఒక మతం, బయట మరో మతం.. ఈ తమాషాలేంటో అని కేంద్ర మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజు విమర్శించారు. విశాఖలో ఆయన మీడియాతో మట్లాడుతూ.. జగన్ హిందూ ఆచారాలు, ధర్మాన్ని పాటించరు. దొంగలు నీతులు చెబుతుంటే.. వినడానికి కష్టంగా ఉందని,హిందూ ధర్మ రక్షణకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి అంశంలో ఎవరికైనా సరే శిక్ష పడాల్సిందే అని చెప్పారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రసాదాల్లో నాణ్యత లోపించిందని,వైసీపీ హయాంలో 200పైగా ఆలయాల పై దాడులు జరిగాయని,ఆలయాలపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోలేదని అన్నారు.

# జర్నలిస్టులపై ఎక్సైజ్ ఏసి శ్రీనివాస ఆచారి వైఖరీ నశించాలి...జాప్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస ఆచారి జర్నలిస్టులపై నిర్లక్ష్యంగా, అవమానకర రీతిలో ప్రవర్తించినందుకు అతను భేషరత్తుగా మీడియాకి క్షమాపనలు చెప్పాలని, జర్నలిస్టులపై అతని వైఖరీని తీవ్రంగా ఖండిస్తున్నామని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి శనివారం ఓక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ ఏసిపై ముఖ్యమంత్రికి పిర్యాధు చేస్తున్నామని, ఎక్సైజ్ స్టేషన్ కి మీడియా కవరేజ్ కి పిలిచి మరీ చులకనగా ప్రవర్తించిన ఏసిపై పిర్యాధు చేస్తున్నామన్నారు.

# హీరో నాగార్జున పై మాదాపూర్ లో కేసు నమోదు!



**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ స్టార్ హీరో, కింగ్ అక్కినేని నాగార్జునకు ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే అక్కినేని నాగచైతన్య– సమంత విడాకులపై తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేయడంతో ఆ టాఫిక్ ఇండస్ట్రీలోనూ .. పొలిటికల్ పరంగానూ చర్చనీయంగా మారింది. అక్కినేని నాగార్జున కుటుంబ పరువు రచ్చకెక్కింది. తాజాగా ఎవరూ ఊహించని విధంగా హీరో నాగార్జున పై మదాపూర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు నమోదైంది. ఇంతకీ ఏం జరిగింది? తాజాగా తమ్మిడికుంట కబ్జా చేసి హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్ నిర్మించాడని ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు సినీ హీరో అక్కినేని నాగార్జునపై 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి మాధాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హీరో నాగార్జునపై మాదాపూర్ పోలీసులుకేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే సినీ హీరో అక్కినేని నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా కూల్చేసిన సంగతి తెలిసిందే. తమ్మిడికుంట బఫర్ జోన్ లో ఉందని, సినీ హీరో అక్కినేని నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ ను కూల్చివేశారు. ఈ క్రమంలో హీరో నాగార్జున పై పోలీస్ కేసు పెట్టారనీ కొంత మంది కామెంట్స్ చేస్తున్నారు

# రైతుకు నచ్చిన మిల్లుకే ధాన్యం రవాణా

**రైసు మిల్లుల ర్యాండమైజేషన్ విధానం రద్దు**

**గోనె సంచులు, లేబర్, రవాణా సౌకర్యం ఏర్పాటు**

**ధాన్యం సేకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**మిల్లర్లు, రైతు సంఘాలతో మంత్రి నాదెండ్ల భేటీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ప్రతిబంధకంగా మారిన రైస్ మిల్లుల ర్యాండమైజేషన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఇకపై రైతులు సమీపం లోని తమకు ఇష్టమైన మిల్లులకే ధాన్యాన్ని తరలించు కునే వెసులుబాటు కల్పించాలని ధాన్యం సేకరణపై శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం అమలుచేసిన ఈ ర్యాండమైజేషన్ విధానం వల్ల రైతులు తమ దాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వా వికి అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడాల్సివచ్చింది. రైతులు విక్రయించిన ధాన్యాన్ని సమీపంలోని మిల్లుకు కాకుండా ర్యాండమైజేషన్ పేరుతో దూరప్రాంతాల్లో ఉన్న వైసీపీ నేతలకు చెందిన మిల్లులకు రవాణా చేసేవారు. కొన్ని సందర్భాల్లో జిల్లాలను దాటించి వంద కిలోమీటర్లకు పైగా దూరాన ఉన్న మిల్లులకు తరలించాల్సి వచ్చేది దానికయ్యే లేబర్, రవాణా ఖర్చులను కూడా తమ నెత్తినే రుద్దడం వల్ల రైతులు నలిగిపోయారు. కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయలేని దుస్థితి నెలకొంది. అయితే, ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం సేకరణలో రైతులకు సాధ్యమైనంత వరకు ఇబ్బందుల్లేకుండా నిబంధన లను సరళతరం చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారంఉండవల్లిలోని తన నివాసంలో ధాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. సేకరణ ప్రక్రియలో రైస్ మిల్లుల ర్యాండమైజేషన్ విధానాన్ని రద్దు చేసి, రైతులు సమీపంలోని తమకు ఇష్టమైన మిల్లులకి ధాన్యాన్ని రవాణా చేసుకునే వెసులుబాటు కల్పించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన రవాణా వాహనాలు, గోనె సంచులను సమకూర్చడంతోపాటు ధాన్యం ఎగుమతి, దిగుమతులకు అయ్యే లేబర్ చార్జీలను కూడా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కౌలు రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించేలా ప్రోత్సాహించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా రైతుల బయోమెట్రిక్ ఆధారంగా ధాన్యాన్ని సేకరించాలని, ఆ ధాన్యాన్ని ఏ మిల్లులకు రవాణా చేసే వాహనాలను జీపీఎస్ పరికరాల ద్వారా ట్రాక్ చేయాలని సూచించారు. మిల్లుల వద్ద అన్లోడింగ్ ఆలస్యం కాకుండా తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. సమీక్ష అనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలోని సివిల్ సప్లయిస్ భవన్లో రైసు మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశ మయ్యారు. ధాన్యం సేకరణకు సంబందించి ప్రభుత్వం అమలు చేయనున్న విధివిధానాలపై వారికి అవగా హన కల్పించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. భారత ఆహార సంస్థ అభ్యర్ధన మేరకు 2 లక్షల బాయిల్డ్ రైస్ (ఉడికించిన బియ్యం)ను కాకినాడ, కోన సీమ తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల రైసుమిల్లర్లు సర ఫరా చేయాల్సి ఉంటుందని తెలిపారు. సివిల్ సప్ల యిస్ కమిషనర్ జి.వీరపాండియన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ అమూన్ తోపాటు రైతు సంఘాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ అండర్ పాస్... ఫ్లైఓవర్లు

**హైదరాబాద్, అక్టోబరు 5, పెన్ పవర్:** హైదరాబాద్ మహానగరంలో మార్పు మార్క్.. మూసీ ప్రక్షాళన ప్రతిష్టాకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్ పెంచారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. ఐఃఖీ పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహరాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపడుతారు. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ-1లో జూబ్లిహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు.యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం.45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు. పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు.405కోట్లతో ప్యాకేజీ-2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్-45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్ జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్-12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్-10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇన పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ ఫ్లై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి.మరోవైపు నగరాభివృద్ధి సహా అటు క్రీడాభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా తయారు చేయడం సహా క్రీడాకారులకు మరింత ప్రొత్సాహం అందించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ పాలసీపై దృష్టిసారించారు సీఎం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ , యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ కొరియా కోచ్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చెప్పడమే కాదు స్పోర్ట్స్ పాలసీపై ఫుల్‌గా ఫోకస్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి



# ఫ్యామిలీ డిజిటల్ కార్డు...

**హైదరాబాద్, అక్టోబరు 5, పెన్ పవర్:** తెలంగాణ వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు సర్వే కొనసాగుతోంది. ప్రతి నియోజకవర్గంలో ఒక వార్డు, రెండు గ్రామ పంచాయితీలను ఎంపిక చేసుకొని వివరాలు నమోదు చేస్తున్నారు. బృందాలుగా విడిపోయిన అధికారులు ప్రజలతో మాట్లాడి వారి వివరాలు రిజిస్టర్ చేస్తున్నారు. ఫ్యామిలీలో మహిళను యజమానిగా గుర్తిస్తూ సర్వే సాగుతోంది. కుటుంబంలో ఎవరెవరు ఉంటున్నారు. ఎన్ని ఇళ్లు ఉన్నాయి. ఎన్ని ఫ్యామిలీలు ఉంటున్నాయి. చదువుకుంటున్న వాళ్లు ఎంతమంది కుటుంబ పెద్ద ఏం పని చేస్తున్నారు. రేషన్ కార్డు ఉందా, ఆధార్ కార్డులో ఏమైనా తప్పులు ఉన్నాయా.. లేకుంటే సరిచేయాల్సినవి ఏమైనా ఉన్నాయా ఇలా అన్నింటిపై ఆరా తీస్తున్నారు. వీటితోపాటు పెళ్లి అయిన ఆడపిల్లలను ఉంటే రేషన్ కార్డు నుంచి తొలగించడం, కొత్తగా పెళ్లై ఉంటే కొత్త కార్డు ఇచ్చే ఏర్పాటు చేయడం లాంటివి కూడా చేస్తున్నారు. ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. ఏ విషయాలు దాచొద్దని అలా చేస్తే భవిష్యత్‌లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు సూచిస్తున్నారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం రూపొందించిన అప్లికేషన్‌లో ఉన్న ఫార్మాట్ ప్రకారం దఖాస్తు నింపుతున్నారు. ఫ్యామిలీ మెంబర్స్ ఫొటోలు తీస్తున్నారు. నెల ఏడుతో ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేయాలని అధికారులకు గడువు ఇచ్చారు. అందుకే బృందాలుగా విడిపోయి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సర్వే చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండు గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ప్రజల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. దాని ఆధారంగా డిజిటల్ కార్డు జారీ చేయనున్నారు. తెలంగాణలో ఇకపై అన్ని సంక్షేమ పథకాలు, అన్ని సదుపాయలు పాదర్శకంగా అందించేందుకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకొస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సికింద్రాబాద్‌లో ఈ కార్డు సర్వే పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించారు. భవిష్యత్‌లో డిజిటల్ కార్డు 30 రకాల సేవలు అందించేదుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టు 119 నియోజకవర్గాల్లోని ప్రతి రెండు గ్రామ పంచాయతీల్లో ప్రారంభమవుతుందన్నారు

రేవంత్ రెడ్డి. పదేళ్లుగా రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు లేక జనాలు ఇబ్బందులు పడుతున్నారని కొత్త కార్డు జారీలో కూడా సమస్య ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అందుకే దాదాపు 30 ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమచారాన్ని ఒక చోట చేర్చే పనికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగా 239 ప్రాంతాల్లో పైలెట్ ప్రాజెక్టు చేపట్టినట్టు పేర్కొన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమల్లోకి వస్తే మాత్రం అదే రేషన్ కార్డు, అదే ఆరోగ్య శ్రీ కార్డు, అదే ఉచిత బస్ పాస్, అదే రైతు బీమా కార్డు, అదే విద్యార్థులకు ఫీజు రియెంబర్స్‌మెంట్ కార్డు అవుతుందన్నారు రేవంత్. ఒక్క క్లిక్‌తో ఒక ఫ్యామిలీ సమస్త సమాచారం అధికారుల వద్ద ఉంటుందని అన్నారు. ఏ శాఖ ఏ అవసరం కోసమైనా ఈ సమాచారన్ని వాడుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు.




# రేవంత్ ట్రాప్ లో విపక్షాలు

**హైదరాబాద్, అక్టోబరు 5, పెన్ పవర్: :** తెలంగాణ రాజకీయాల్లో మూసి ప్రక్షాళన ప్రాజెక్టు ప్రత్యేకతను సంతరించుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి రేవంత్ రెడ్డి మూసి ప్రాజెక్టు విషయంలో ప్రత్యేకమైన ఆసక్తితో ఉన్నారు. విదేశీ పర్యటనల్లోనూ నగరాల్లో ఉన్న నదులను .. వాటి నిర్వహణను పరిశీలించారు. అలాగే హైదరాబాద్‌లోనూ అభివృద్ధి చేయలనుకుంటున్నారు. కేవలం శుభ్రం చేయడం కాకుండా ఆ నది చుట్టూ ఆర్థిక వ్యవస్థను నిర్మించాలని అనుకుంటున్నారు. అందుకే ప్రతి దశలోనూ ఫాలో చేస్తున్నారు. ప్రస్తుతం ఆక్రమణలు తొలగించే దశలో ఉన్నారు. అయితే ఈ ఆక్రమణలు తొలగించే ముందు హైడ్రా కూల్చివేతలు సంచనలం రేపాయి. దాంతో తీవ్ర వివాదాస్పదమయింది. రాజకీయ పార్టీల ఇంత కన్నా మంచి అవకాశం రాదన్నట్లుగా ఆక్రణల కూల్చివేత్లని అడ్డుకుంటామని వెళ్లి ప్రజలకు భరోసా ఇచ్చి వస్తున్నారు. కానీ రేవంత్ రెడ్డి వ్యూహాత్మకమైన అడుగులు ముందుకు వేస్తున్నారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు కొత్తది కాదు. భారత రాష్ట్ర సమితి సర్కారులోనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఆక్రమణల్ని గుర్తించారు. మూసిని సుందీరకరణ చేసేందుకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా ఉన్న దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని దానికి చైర్మన్ ను చేశారు. కానీ అడుగులు ముందుకు పడలేదు. రేవత్ రెడ్డి ఆ ప్రాజెక్టును లార్జర్ ప్రాజెక్టుగా మార్చారు. అయితే ఇప్పుడు ఆక్రమణల్ని కూల్చివేతను బీఆర్ఎస్ వ్యతిరేకించడం ప్రారంభించింది. బీఆర్ఎస్‌కు బీజేపీ కూడా జత కలిసింది. దీంతో ఆక్రమణదారుల వద్దకు వెళ్లి కూల్చి వేయనివ్వబోమని భరోసా ఇస్తున్నారు. కానీ గతంలో కేటీఆరే ఆక్రమణల్ని కూల్చివేయాలని ఆదేశిస్తున్న వీడియో కాంగ్రెస్ నేతలు వైరల్ చేశారు. మూసి ఆక్రమణ దారులు స్వయంగా ఖాళీ చేసి వెళ్లిపోతున్నారని ప్రభుత్వం చెబుతోంది . వారికి ఉచితంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తున్నామని కూడా చెబుతున్నారు. అయితే బీజేపీ నేతలు మాత్రం బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని బెదిరిస్తున్నారని తాను నిరూపిస్తానని అంటున్నారు. కానీ అలాంటి నేతలు తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని చెప్పేలా రేవంత్ రెడ్డి పక్కా వ్యూహం పాటించారు. మూసీని ప్రక్షాళన చేయకపోతే నల్లగొండ ప్రజలు విషం తాగాల్సి వస్తుందన్నారు. మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తే నల్లగొండలో సమస్య వస్తుందన్న అభిప్రాయం కల్పించారు. ఇప్పుడు బీఆర్ఎస్ కూడా .. మూసి ప్రక్షాళకు వ్యతిరేకంగా కాదని నిర్వాసితులకు న్యాయం చేయాలన్నవాదన వినిపించాల్సిన పరిస్థితి వచ్చింది. గత నాలుగు రోజులుగా మూసి ఆక్రమణల విషయంలో రేవంత్ రెడ్డి వెనుకడుగు వేస్తారని అనుకున్నారు. అందుకే ఆ ఆపేసిన క్రెడిట్ తమకు అంటే తమకు దక్కాలని రాజకీయ పార్టీలు పోటీలు పడ్డాయి. కానీ వెనక్కి తగ్గే ప్రశ్నే లేదని స్పష్టమన సంకేతాలు పంపారు.అంటే. .. మూసి ప్రక్షాళన ప్రాజెక్టు కొనసాగుతుందని తేల్చేశారు. నిజానికి న్యాయవ్యవస్థ కూడా ఆక్రమణల్ని సమర్థించదు. నిబంధనల ప్రకారం కూల్చేయాలనే చెబుతుంది. అందుకే రేవంత్ ధైర్యంగా మందుకెళ్తున్నారని అనుకోవచ్చు.



## పోలీస్ శాఖలో ప్రక్షాళన...




**హైదరాబాద్, అక్టోబరు 5, పెన్ పవర్:** తెలంగాణలో పోలీస్ ప్రక్షాళన షురూ అయ్యింది. అక్రమ దందాకు వత్తాసు పలుకుతున్న పోలీసు అధికారులపై వేటు పడింది. మల్టీజోన్-2 లోని తొమ్మిది జిల్లాలలో అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయడంలో విఫలమైన ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలను విఆర్ లో పెడుతూ మల్టీజోన్-2 ఐజీపీ వి. సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో ఇప్పటికే సదరు అధికారులను బదిలీ చేయడం జరిగింది.ప్రస్తుతం వేటు పడినవాళ్ళలో సంగారెడ్డి రూరల్, తాండూర్ రూరల్, తాండూరు టౌన్ సీఐలతోపాటు వీపనగండ్ల, బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, ఉప్పునూతల, సంగారెడ్డి రూరల్, పెద్దేముల్, యాలాల్, తుంగతుర్తి, ఆత్మకూర్(ౠ), పెన్ పహాడ్, వాడపల్లి, హాలియా, ఎస్ఐలను విఆర్ లో పెట్టారు. వీరిలో కొందరికి ఇసుక అక్రమ రవాణాలో ప్రత్యక్షంగా, పరోక్ష సహకారం ఉండటంతో వారిపై డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐజీ సత్యనారాయణ పేర్కొన్నారు. త్వరలో వీరిని లూప్ లైన్‌కు ట్రాన్స్‌ఫర చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నిఘా అధికారుల నివేదికలు, ఇతర ఎంక్వయిరీల ఆధారంగా ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు.ప్రధానంగా ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. అదేవిధంగా వాగుల్లో, నిషేధిత నది ప్రాంతాలలో ఎక్కడబడితే అక్కడ విచక్షణ రహితంగా ఇసుకను తవ్వకాలు జరుగుతున్నాయి. అదేవిధంగా పర్యావరణ సమతుల్యానికి భంగం వాటిల్లే అవకాశం ఉండటంతో ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ ఈ విషయంలో సీరియస్‌గా ఉండడంతో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని ఐజీ తెలిపారు. ఇప్పటి నుండి ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.అలాగే, కొండమల్లేపల్లి హోంగార్డు, జడ్చర్ల హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ అక్రమ ఇసుక రవాణాలో వసూళ్లు పాల్పడటంతో డీఏఆర్ కు అటాచ్ చేయడం జరిగింది. ఇక తదుపరి చర్యలు పిడిఎస్ రైస్ అక్రమ రవాణా మీద ఉంటుందని ఐజీ హెచ్చరించారు. దీనిపై ఇప్పటికే రహస్య విచారణ జరుగుతోందన్నారు. పిడిఎస్ రైస్ అక్రమ రవాణాలో స్థానికులే కాకుండా, అంతర్రాష్ట్రంగా చేసే ప్రధాన నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీలకు ఐజీ సత్యనారాయణ ఆదేశించారు. పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా, గాంబ్లింగ్, మట్కా పూర్తిగా బంద్ కావాల్సిందేన్నారు. గాంబ్లింగ్, మట్కా జరిగితే సంబంధిత పోలీసు అధికారులపై కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే వికారాబాద్‌లోని మర్పల్లిలో గెస్ట్ హౌస్ లో పేకాట నిర్వహిస్తున్న ప్రభాకర్ సేట్, రఫిక్‌లకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు ఐజీ సత్యనారాయణ. రఫీ మీద సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయడం జరిగింది. పేద, మధ్య తరగతి వ్యక్తుల నుండి దోపిడి చేసే ఈ గాంబ్లింగ్ పట్ల ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని ఆయన స్పష్టం చేశారు. మల్టీజోన్-2 లో గాంబ్లింగ్ వాసనే రాకూడదు. జిల్లాల్లో ఎక్కడ కూడా గాంబ్లింగ్ జరగకుండా చూసే బాధ్యత అయా జిల్లాల ౘఖ లదే అని ఐజీ సత్యనారాయణ స్పష్టం చేశారు.ఇదిలావుంటే, బాధ్యతాయుతంగా వ్యవహారించాల్సిన పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే సహించేదీలేదన్నారు ఐజీ సత్యనారాయణ. ఈ క్రమంలోనే వికారాబాద్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌పై వేటు వేశారు. సీఐ నాగరాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి కేసులో అలసత్వం, దర్యాప్తులో అవకతవకలకు పాల్పడినందుకు జోగిపేట ప్రస్తుతం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ.నాగరాజును సస్పెండ్ చేశారు..

## మూసీ మద్దతుగా నల్గొండ రైతులు



**నల్గొండ, అక్టోబరు 5, పెన్ పవర్:** మూసీ ప్రక్షాళన అంశం ఇప్పటికే రాజకీయ మంటలు రేపుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల సవాళ్లు, ప్రతిసవాళ్లకు వేదికగా నిలుస్తోంది. మూసీ రివర్ బెడ్ లోని ఆక్రమణలను తొలగించడం, మూసీ మురుగు నీటి శుద్ధీకరణ, సుందరీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50లక్షల కోట్ల ప్రాజెక్టుకు డిజైన్ చేసింది. మూసీ నదిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్న రైతులు ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో ఉన్నారు.మూసీ ప్రక్షాళన విషయంలో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని.. జిల్లా రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.కాలుష్య కూపంగా మారిన మూసీ నదిని ప్రక్షాళనకు జరిగిన ప్రయత్నాలు చాలా తక్కువ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకింత ప్రయత్నించినా అది నివేదికలు, అంచనాల దశ దాటలేదు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లా ప్రజల జనజీవనంతో పెనవేసుకున్న మూసీ నది నీరు.. ఇపుడు విషతుల్యంగా మారింది. ఏళ్లుగా మూసీ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల సంఖ్య తక్కువేం కాదు.నకిరేకల్ నియోజకవర్గం సోలిపేట గ్రామం వద్ద మూసీ నదిపై మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టును 1960ల్లోనే నిర్మించారు. గతంలో ఈ నది నీరు సాగు, తాగు, పాడి, మత్స్య రంగాలకు ఉపయోగపడేది. హైదరాబాద్ దాటి వచ్చాక ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మూసీపై 24 కత్వాలు నిర్మించారు. వీటి ద్వారా సాగు నీరు అందేది. ఇదే మూసీ నీటిపై ఆధారపడిన ఆసిఫ్ నహర్ వంటి చిన్న తరహా ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వలూ ఉన్నాయి. కానీ.. కాలుష్య నీటితో పండించిన పంటలను మార్కెట్‌లో అమ్ముకో లేని దుస్థితి నెలకొంది.అంతర్జాతీయ నగరంగా పేరున్న హైదరాబాద్‌లో మూసీ దుర్గంధాన్ని వెదజల్లుతోంది. మానవ వ్యర్థాలు, ఔషధ, రసాయన పరిశ్రమల వ్యర్థాలతో విషతుల్యంగా మారిన మూసీ నీరు ప్రజలకు అనారోగ్యాలను పంచుతోంది. ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం మూసీ శుద్ధీకరణ, సుందరీకరణకు నడుం కట్టడంతో మూసీ పరీవాహక ప్రాంతాల వాసుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. మూసీ ఆక్రమణల తొలగింపు వివాదాస్పదం కావడం, ప్రతిపక్షాలు ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ నిర్వాసితుల పక్షాన ఆందోళనలకు దిగుతుండడంతో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచేందుకు జిల్లా రైతాంగం సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు.ప్రభుత్వం ఎస్టీపీలతో మురికి నీటిని శుద్ధి చేసి, గోదావరి జలాలతో నింపి, రైతులకు మంచినీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతోందని అధికార కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి పరివాహక ప్రాంత ప్రజలను కాలుష్యం నుంచి విముక్తి కలిగించాలని ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతుంటే, ప్రతిపక్షాలు కుట్రలు పన్ని అడ్డుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతిపక్ష నాయకులు రైతులను, ప్రజలను తప్పుదోవ పట్టించి మూసి ప్రక్షాళన అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టేందుకు రైతాంగాన్ని సమీకరిస్తున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటికే అధ్వానంగా తయారైన మూసీ నదిని.. ఇకనైనా శుద్ధీకరించి కాపాడుకోకుంటే మూసీ పరీవాహక ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతారన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## గాయత్రి మృతి పట్ల గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగు సినిమా సీనియర్ నటులు రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి గుండెపోటుతో అకాల మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.గాయత్రి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, రాజేంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఈ బాధాతప్త సమయాన మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ తెలియజేసారు.

## నాలుగు రోజులుగా జలదిగ్బంధంలోనే ఏడుపాయల ఆలయం

**మెదక్ పెన్ పవర్:** ఏడుపాయల ఆలయం నాలుగు రోజులుగా జలదిగ్బంధంలోనే వుంది. దేవి మంజీరా నది వరద ఉధృతి శరన్నవరాత్రి ఉత్సవాలకు అడ్డంకిగా మారింది. శనివారం ఉదయానికి ఆలయం ఎదుట వరద కాస్త తగ్గింది. గర్భగుడి మూసేసి రాజగోపురంలో ఆర్చకులు అమ్మవారికి పూజలు చేస్తున్నారు. అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## ఆదోనిలో కురిసిన భారీ వర్షం



**కర్నూలు పెన్ పవర్:** ఆదోనిలో భారీ వర్షం కురిసింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుకు చెందిన 100 బస్తాల వేరుశనగ పంట జలమయం అయింది. లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందంటూ రైతుల ఆవేదన. మార్కెట్ యార్డ్ అధికారులతో రైతు సంఘం నాయకులు తో కలిసి నిరసనకు దిగారు. అకాల వర్షంతో వేరుశనగ పంట వర్షంలో తడిసి నష్టపోతున్న రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేసారు.

## కాలువలో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి



**కాకినాడ పెన్ పవర్:** కాకినాడ రూరల్ కొవ్వూరు గ్రామం లో కాలువ లో స్నానానికి వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. మృతదేహాలను కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. మృతి చెందిన బాలురు తూరంగి గ్రామం ఉప్పరపేటకు చెందిన రెండవ తరగతి చదువుతున్న జక్కి అభిరామ్ వయసు (8 ), మూడవ తరగతి చదువుతున్న గండికోట దుర్గప్రసాద్ వయసు (10) గా గుర్తించారు.

## శ్రీకాళహస్తిలో దేవి నవరాత్రులు రెండవరోజు అమ్మవారు మహావిష్ణువు అలంకారం

**కాళహస్తి పెన్ పవర్:** శ్రీ వాయులింగేశ్వరస్వామి వెలసిన శ్రీకాళహస్తీశ్వర ఆలయం నందు దేవీ నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మవారిని మహావిష్ణువు అలంకారంలో సర్వాంగ సుందరంగా అలంకరించి అలంకార మండపం నుండి అంజంజి గణపతి, బాల జ్ఞానాంబిక మహానంది సన్నిధానం తదుపరి ఆలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు వద్ద తీసుకొని వచ్చి విశేష పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని జ్ఞాన ప్రసూనాంభ సమేత వాయులింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.
ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి ఏఈఓ లోకేష్ రెడ్డి సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ.నాగభూషణం యాదవ్, మరియు ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఫైవ్ స్టార్ హోటల్ సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్లు

**చెన్నై, అక్టోబరు 5, పెన్ పవర్:** దేశంలో వందే భారత్ రైళ్లు దూసుకుపోతున్నాయి. ఇవి ప్రారంభించినప్పటి నుంచే అనూహ్య స్పందన వస్తున్నాయి. వీటిల్లో ప్రయాణం చేయడానికి చాలా మంద ఆసక్తి చూపుతున్నారు. ముందుగా ప్రధాన రూట్లలో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్ ప్రెస్ లు ఇప్పుడు తక్కువ దూరంలో కూడా వెళ్తునాయి. అయితే రైల్వే శాఖ తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. వందే భారత్ నుంచి స్లీపర్ రైళ్లను కూడా నడపాలని నిర్ణయం తీసుకున్నాయి. ఇందు కోసం ఇప్పటికే అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు. అయితే ముందుగా ట్రయల్ రన్ నిర్వహించిన తరువాత వీటిని మెయిన్ ట్రాక్ లోకి తీసుకొస్తారు. అప్పుడే ఇవి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. అయితే వంద్ భారత్ స్లీపర్ రైళ్లు ఎలా ఉండబోతున్నాయి.ప్రస్తుతం వందే భారత్ ఎక్స్ ప్రెస్ లు పట్టాలపై ప్రయాణం చేస్తున్నాయి. త్వరలో స్లీపర్ రైళ్లు కూడా ఉండనున్నాయి. అయితే వీటిల్లో అదనంగా కొన్ని ప్రత్యేక సదుపాయాలు ప్రవేశపెట్టినట్లు రైల్వే శాఖ నుంచి సమాచారం ఉంది. ఇందులో ప్రయాణికులకు సౌకర్య వంతంగా యూఎస్ బీ ఛార్జర్ ఉండనుంది. వీరి రక్షణ కోసం సీసీ కెమెరాలు, విమానంలో లాగా ఇన్ సైడ్ డిస్ ప్లే, సమాచారం తెలిపే విజువల్ బోర్డులు ఉండనున్నాయి. ఏసీ కోచ్ లో వేడి నీరుకూడా ఉండనుంది. దివ్యాంగుల కోసం ప్రత్యేక బెర్త్ లు అమరుస్తున్నారు.ఇప్పుడున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల దూరంలో ప్రయాణిస్తున్నాయి. అయితే కొత్తగా రాబోతున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నాయి. కొత్త రైళ్ల టికెట్ ధరలు ఎలా ఉంటాయి? అనేది ఆసక్తిగా ఉంది. కానీ రైల్వే సమాచారం మేరకు ఇప్పుడున్న ఎక్స్ ప్రెస్ ధరలకు సమానంగానే స్లీపర్ ధరలు కూడా ఉంటాయని తెలుస్తోంది. అయితే ఇవి పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తరువాత ప్రకటించే అవకాశం ఉంది.ఇందులో మొత్తం 16 కోచ్ లు ఉంటాయి. వీటిలో 1 ఫస్ట్ క్లాస్, 2ఏసీ కోచ్ లు 4, 3ఏసీ కోచ్ లో 11 ఉండనున్నాయి.తాజాగీ ఈ రైలు రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీకి చేరుకోనుంది. మరికొద్దిరోజుల్లో దీనిని ట్రయల్ రన్ నిర్వహిస్తారు. ఆ తరువాత డిసెంబర్ లో ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. కొత్తగా ప్రారంభించే వందే భారత్ స్లీపర్ రైలు బెంగుళూరు, ఢిల్లీ, ముంబయ్ రూట్లలో ప్రారంభించే అవకాశం ఉంది. వందే భారత్ ఎక్స్ ప్రెస్ కు అనుగుణంగా వీటి సమయాలు మార్చనున్నారు. అయితే కొత్త రైలుకు అనుగుణంగా ఫైలట్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే లోకో ఫైలెట్ క్యాబ్ ఆధునీకంగా ఉండనుంది. మరోవైపు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇందులో అదనపు సౌకర్యాలు అమర్చనున్నారు. దూర ప్రయాణాలు చేసేవారికి స్లీపర్ రైలు సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ఇక్కడ ఎదురు చూపులేనా

**విజయనగరం, అక్టోబరు 5, పెన్ పవర్:** విజయనగరంలో జిల్లాలో ఈ అసెంబ్లీ వైసీపీ చిత్తుగా ఓడిపోయింది. కానీ అక్కడ పార్టీ మాత్రం బలంగానే ఉంది. నేతల మధ్య ఆధిపత్య పోరుతో కేడర్ అయోమయం కారణంగా చాలామంది బయటకు వచ్చేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా విజయనగరం మాజీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిని తట్టుకోలేక చాలామంది వైసీపీ నేతలు రాంరాం చెప్పేశారు.తమకు అండగా ఉంటారనుకున్న మాజీమంత్రి బొత్స, జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను వంటి నేతలు కూడా విజయనగరం నియోజకవర్గ రాజకీయాల్లో వేలు పెట్టే సాహసం చేయలేకపోయారు. తమ అనుచరులకు భరోసా ఇవ్వలేకపోవడంతో సీనియర్లయిన పిల్లా విజయకుమార్ వంటి నేతలు వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు.వైసీపీ స్థాపించిన మొదట్లో తొలి సభ్యత్వం తీసుకుని జిల్లాలో మొదటిసారి జెండా ఎగరేసిన వారిలో అవనాపు విక్రమ్, విజయ్ సోదరులు ఉండేవాళ్లు. అయితే కొన్ని రాజకీయ కారణాలతో వాళ్లిద్దరూ వైసీపీని వీడి చెరోదారి చూసుకున్నారు. ఒకరు జనసేన, మరొకరు టీడీపీలో చేరిపోయారు.అవనాపు ఫ్యామిలీతో పాటు పలువురు విజయనగరం నేతలు ఆ తర్వాత వైసీపీని వదిలారు. అవనాపు సూరిబాబు మరణంత తర్వాత మాజీమంత్రి పెన్మత్స సాంబశివరావు అడుగు జాడల్లో నడుస్తూ ఎమ్మెల్యే టికెట్‌కు ప్రయత్నించారు అవనాపు విక్రమ్, విజయ్.అదే టైంలో కోలగట్ల కాంగ్రెస్‌ను వదిలి వైసీపీలోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కడంతో అవనాపు బ్రదర్స్ అవమానంగా ఫీలయ్యారు.
2019లోనూ సేమ్ సీన్ రిపీట్. దీంతో వైసీపీలో ఎంత పనిచేసినా తమకు గుర్తింపు లేదని.. కోలగట్ల కారణంగా తమను పక్కన పెడుతున్నారన్న భావన కలిగింది. మాజీమంత్రి బొత్సకు అనుచరుల్లా మసులుకున్నా.. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఈ సోదరులకు కోలుకోలేని దెబ్బ వేశాయి.కనీసం కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు కూడా వీరికి అవకాశం దక్కలేదు. అప్పట్లో ఉత్తరాంధ్ర వైసీపీ కోఆర్డినేటర్‌గా ఉన్న విజయసాయిరెడ్డి ముందు ఇదే విషయాన్ని బోరున వెళ్లగక్కినా ఫలితం లేకుండా పోయింది. దీంతో కోలగట్ల, అవనాపు బ్రదర్స్ మధ్య గ్యాప్ బాగా దూరమైంది. ఇలాను ఉంటే కుదరదని ఆ సోదరులు చెరోదారి వెతుక్కున్నారు. ఎన్నికల ముందు టీడీపీలో చేరిపోయారువిక్రమ్ కుటుంబం జనసేన పార్టీకి దగ్గరైంది. విజయ్ ఫ్యామిలీ టీడీపీలో చేరింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఏర్పడటంతో వీళ్లిద్దరూ ఒకే గూటికింద పనిచేసే చాన్స్ మళ్లీ వచ్చింది. 14 ఏళ్లు వైసీపీకి అండగా ఉంటూ.. ఆర్థికంగా కూడా సహాయ సహకారాలిచ్చిన తమను అధినేత జగన్ మోసం చేశారన్న భావనలో వీరిద్దరూ పార్టీలు మారినా.. ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రాజకీయంగా ఎదగలేకపోయారు.జిల్లాలో మంచి పట్టున్న అవనాపు ఫ్యామిలీ రాజకీయంగా,
ఆర్థికంగా, సామాజికంగా బలంగానే ఉంది. అయితే ప్రస్తుతం జనసేనలో కూడా వారికి ఇలాంటి ఆధిపత్య పోరే ఎదురవుతోంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలవలస యశస్విని, గురాన అయ్యలు వంటి నేతలు ముందు వరసలో
ఉన్నారు. దీంతో అవనాపు విక్రమ్ దంపతులకు మరోసారి గడ్డుకాలం ఎదురైంది.టీడీపీలో కొనసాగుతున్న అవనాపు విజయ్ కూడా ఎమ్మెల్యే అదితి గజపతిరాజును నమ్ముకొనే అడుగులు వేస్తున్నారు. భవిష్యత్ లో రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలైన తమ రాజకీయ భవిష్యత్తుకు మంచి బాటలు వేస్తాయని గంపెడాశాలతో ఉన్నారు. మొత్తానికి వేర్వేరు పార్టీలైనా.. ఇద్దరు సోదరులు ఒకే కూటమి గూటికి చేరుకోవడం కొంత రిలీఫ్. మరి భవిష్యత్ లో వీరికి ఎలాంటి చాన్స్‌లు వస్తాయో వెయిట్ అండ్ సీ..

# చైర్మన్ పై కోర్టు బాణం...


**విజయవాడ, అక్టోబరు 5, పెన్ పవర్:** ఆ ముగ్గురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు.. కానీ ఆయన ఆమోదించలేదు. వీళ్లు వెయిట్ చేస్తున్నారు.. కానీ ఆయన నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదు. వీళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయి. వెనక చాలా మంది క్యూలో ఉన్నట్లున్నారు. కానీ.. ఆయన మాత్రం.. ఊహూ? అస్సలు తగ్గనంటున్నారు. ఇదంతా ఎక్కడనేగా.. ఏపీలో వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం. ఇలా కాదని.. అవసరమైతే న్యాయపోరాటం చేసైనా తమ రాజీనామాల్ని ఆమోదించుకోవాలనేది ఆ ముగ్గురు ఎమ్మెల్సీల ప్లాన్.. మరి అది వర్కవుట్ అవుతుందా??ఏపీలో టిట్ ఫర్ టాట్ పాలిటిక్స్ బాగానే నడుస్తున్నాయి. ప్రస్తుతం ఏపీ శాసనమండలిలో వైసీపీ 38 మంది ఎమ్మెల్సీల సంఖ్యాబలం ఉంది. శాసనసభలో 11 మందికే పరిమితమైనా.. మండలిలో మాత్రం వైసీపీదే ఆధిపత్యం. దీంతో ఏ బిల్లు పాస్ కావాలన్నా శాసనమండలిలో వైసీపీ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిన పరిస్థితి. వైసీపీ అధినేత జగన్ ఓడిన కొత్తలో ఎమ్మెల్సీలను చూసి మీరే నా బలం.. నా బలగం.. నాఆశ అన్నారు. కానీ.. పార్టీలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.ఎవరి వెర్షన్లో వాళ్లు ఆలోచిస్తూ ఉన్నారు. ఎమ్మెల్సీలను పిల్లల కోడిలా రెక్కల కింద దాచుకుందామనుకున్న జగన్‌కు కూటమి నుంచి ఆపరేషన్ ఆకర్ష్ మొదలైంది. అలా ముగ్గురు ఎమ్మెల్సీలు వైసీపీ గూడు వీడి బయటకొచ్చేశారు. వైసీపీకి చెందిన పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి తమ పదవులకు రాజీనామా చేశారు.అయితే రాజీనామాల్ని ఆమోదించాల్సినది శాసనమండలి చైర్మన్. ఇక్కడే వారికి చిక్కొచ్చి పడింది. మండలి చైర్మన్‌గా వైసీపీ అధినేత జగన్ వీర విధేయుడు కొయ్యే మోషేన్ రాజు ఉన్నారు. ఇద్దరు ఎమ్మెల్సీలు నేరుగా మోషేన్ రాజునే కలిసి రాజీనామాలు సమర్పించారు. రెండు నెలలుగా చైర్మన్ ఆఫీసు నుంచి రాజీనామాలు ఆమోదం పొందినట్లు ఎలాంటి ప్రకటన లేదు.ఆ సీట్లు ఖాళీ అయ్యాయంటేనే కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ నిర్వహిస్తుంది. అప్పుడు టీడీపీకి చెందిన ఆశావహులకు మ్మెల్సీలుగా చాన్స్ దక్కుతుంది. అలా మెల్లగా వైసీపీ బలాన్ని మండలిలో తగ్గిద్దామనుకున్న కూటమి స్కెచ్‌కు వైసీపీ నేత, మండలి చైర్మన్ బ్రేక్ వేసినట్లయ్యింది. రాజీనామాలను ఆమోదించిఉంటే ఇప్పటికే మండలిలో సగం వైసీపీ సభ్యులు ఖాళీ అయ్యేవారని అంటున్నారు.ఏపీలో మండలి, ఎమ్మెల్సీల రాజీనామాల వ్యవహారం చూస్తే.. తెలంగాణలో అసెంబ్లీ స్పీకర్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల రిసిగ్నేషన్లే గుర్తుకొస్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి వెళ్లిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే బీఆర్ఎస్ మాత్రం పార్టీ మారిన ఎమ్మెల్యేల రాజీనామాలు ఆమోదించి.. అనర్హులుగా ప్రకటించాలని
తెలంగాణ స్పీకర్‌ను విన్నవించారు. కానీ అక్కడా ఎలాంటి స్పందనా లేదు. దీంతో కోర్టుకెక్కింది బీఆర్ఎస్.ఏపీ శాసనమండలి విషయంలో కూడా చైర్మన్ రాజీనామాలు ఆమోదించకుంటే తమకు న్యాయపోరాటమే గతి అని వైసీపీని వీడిన ముగ్గురు ఎమ్మెల్సీలు ఆలోచనలో పడ్డారు. కోర్టు మెట్లెక్కినా స్పీకర్, మండలి చైర్మన్‌లు రాజ్యాంగ బద్ధ వ్యవస్థల అధిపతులుగా ఉన్నారు. వారి విచక్షణపై ఆధారపడే ఆమోదించాలా, లేదా..? అనేది ఉంటుంది.గతంలో ఏపీ స్పీకర్ టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా చేసినా అంత త్వరగా ఆమోదం తెలపలేదు. ఒక కీలకమైన సమయంలోనే ఒకే చేశారు. అవసరమనుకుంటే రిజైన్ చేసినవారిని పిలిచి మాట్లాడి, ఒత్తిడి చేసే అధికారం కూడా మండలి చైర్మన్‌కు ఉంటుంది. ఈ ముగ్గురి రాజీనామాల కథ తేలే దాకా.. మిగిలిన వాళ్లు రాజీనామా చేసే పరిస్థితి లేదు. దీన్ని బట్టి చూస్తే.. ఇప్పటికి వైసీపీకి శాసన మండలిలో బలం సేఫ్‌గా ఉన్నట్లేనని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఒక్కటైన టాలీవుడ్...





**హైదరాబాద్, అక్టోబరు 5, పెన్ పవర్:** తెలంగాణలో మంత్రి సురేఖ చేసిన కామెంట్స్ దుమారం రేపుతున్నాయి. కేటీఆర్ పై విమర్శలు చేసే క్రమంలో అక్కినేని కుటుంబం పై ఆమె అనుచిత వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సమంత, నాగచైతన్య మధ్య విడాకులకు కేటీఆర్ కారణమని ఆరోపిస్తూ చేసిన కామెంట్స్ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. సినీ పరిశ్రమ వ్యక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయంటూ ఎక్కువ మంది ఖండిస్తున్నారు. అన్ని వర్గాల ప్రముఖులు, సాధారణ ప్రజలు సైతం సురేఖ చేసిన వ్యాఖ్యలను సమర్థించడం లేదు. అన్ని వర్గాల వారు అక్కినేని కుటుంబానికి అండగా నిలబడుతున్నారు. టాలీవుడ్ అంతా ఏకతాటిపైకి వచ్చి కొండా సురేఖకు వ్యతిరేకంగా మీడియా సమావేశం పెట్టే ప్రయత్నం చేశారు. అయితే ఆ వ్యాఖ్యలను సురేఖ వెనక్కి తీసుకోవడంతో మీడియా సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు. కానీ సోషల్ మీడియా వేదికగా మాత్రం సురేఖ తీరుపై నిప్పులు చెరిగారు. వారు వీరు అనే తేడా లేకుండా టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు నాగార్జున కుటుంబానికి సన్నిహితంగా ఉన్నట్లు, ఇతర ఆర్టిస్టులు ఖండించారు. మంత్రి కొండా సురేఖ తీరుపై తీవ్రంగా తప్పుపట్టారు. అయితే ఇది చాలా మంచి పరిణామం. చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఈ తరహాలో తిప్పి కొట్టడం అనేది ఆహ్వానించదగ్గదే. అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో మెగాస్టార్ చిరంజీవి కుటుంబం పై చాలాసార్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు తోటి సినీ వ్యక్తులు. ఒకరిద్దరు వైసీపీ నేతలు సైతం అప్పట్లో విరుచుకుపడిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఆ సమయంలో ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోందివైసీపీ హయాంలో కొందరి నేతల తీరు అభ్యంతరకరంగా ఉండేది. శాసనసభలో ఏకంగా చంద్రబాబు భార్య భువనేశ్వరి పై అనుచిత వ్యాఖ్యలు చేశారు వైసీపీ ప్రజాప్రతినిధులు. ఆమె నందమూరి తారకరామారావు కుమార్తె. ఎన్టీఆర్ అంటేనే తెలుగు చిత్ర పరిశ్రమ.. తెలుగు చిత్ర పరిశ్రమ అంటేనే ఎన్టీఆర్. ఇలా పెనవేసుకుపోయింది వారి బంధం. అటువంటి ఎన్టీఆర్ కుమార్తెకు ఘోర అవమానం జరిగితే ఒక్కరంటే ఒక్కరు.. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తులు స్పందించలేదు. నందమూరి కుటుంబం బాధపడినా ఓదార్చేందుకు ముందుకు రాని పరిస్థితి అప్పట్లో ఉండేది. పైగా తెలుగు చిత్ర పరిశ్రమకు ఎన్టీఆర్ తో పాటు చంద్రబాబు కూడా చేయూతనందించారు. కనీసం ఆ విషయాన్ని గుర్తించి కూడా ఎవరు స్పందించలేదు. కనీసం మాట్లాడలేదు.ఐదేళ్లుగా పవన్ వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకోని వైసిపి నేతలేరు. ప్రారంభంలో చిరంజీవి అంటే అభిమానం ప్రదర్శించిన వారు సైతం.. ఎన్నికలకు ముందు అనుచిత వ్యాఖ్యలు చేశారు. పకోడీ గాళ్లు అంటూ ఎగతాళిగా మాట్లాడారు. మరికొందరైతే అంజనాదేవి పేరును ప్రస్తావిస్తూ కూడా తిట్ల దండకం అందుకున్నారు. కానీ ఆ సమయంలో ఒక్కరంటే ఒక్కరు కూడా సినీ పరిశ్రమ నుంచి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పలేదు. కేవలం అప్పట్లో ప్రేక్షకపాత్ర మాత్రమే పోషించారు. పవన్ పై పోసాని కృష్ణ మురళి ఏకంగా తిట్ల దండకమే అందుకున్నారు. అప్పుడు ఆయన తెలుగు చలనచిత్ర అభివృద్ధి మండలి అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. అయినా సరే సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఒక్కరు కూడా స్పందించలేదు.ఇప్పుడు నాగార్జున కుటుంబం పై సానుభూతి చూపిస్తున్నారు. దీనిని తప్పు పట్టలేము కానీ.. ఇదే మనుషులు అప్పుడు ఎక్కడికి వెళ్లారు అన్నది ఇప్పుడు ప్రశ్న. అప్పట్లో తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉండేవారు. ఏపీలో సీఎం గా జగన్ ఉండేవారు. చిత్ర పరిశ్రమ అంతా హైదరాబాదులో ఉండేది. కెసిఆర్ తో జగన్ స్నేహం కొనసాగించేవారు. అందుకే అప్పట్లో వైసీపీ నేతల తీరుపై చిత్ర పరిశ్రమ వ్యతిరేకించేది కాదు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందుకే చిత్ర పరిశ్రమ వ్యక్తులు స్వేచ్ఛగా స్పందిస్తున్నారు. అయితే అప్పట్లోనే వైసీపీ నేతల విషయంలో కఠినంగా వ్యవహరించి ఉంటే.. మంత్రి కొండా సురేఖ ఉదంతం అనేది జరిగి ఉండేది కాదు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.


# పథకాలు సరే.... ఆ రెండింటి సంగతేంటీ,,,,



**గుంటూరు, అక్టోబరు 5, పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తోంది. జూన్ 12న కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది. అటు తరువాత మంత్రులు కొలువుదీరారు. ఈ ఎన్నికల్లో చాలావరకు హామీలు ఇచ్చారు చంద్రబాబు. అందుకు తగ్గట్టుగానే కీలక ఐదు హామీలకు సంబంధించి ఫైళ్లపై సంతకాలు చేశారు. మూడు వేల రూపాయలు ఉన్న పింఛన్ మొత్తాన్ని నాలుగు వేలకు పెంచారు. ముందుగానే హామీ ఇచ్చినట్టు ఏప్రిల్ నెల నుంచి బకాయిలు అందించారు. అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసేందుకు యోచిస్తున్నారు. అయితే కీలకమైన అన్నదాత సుఖీభవ, అమ్మఒడి వంటి పథకాలు ప్రారంభానికి నోచుకోలేదు. ఎప్పుడు అమలు చేస్తారో కూడా తెలియడం లేదు. కనీసం దాని గురించి సన్నాహాలు కూడా లేవు. ఈ ఏడాది జూన్ లో కూటమి అధికారంలోకి వచ్చింది. అదే నెలలో విద్యా సంవత్సరం ప్రారంభమైంది. జూలైలో ఖరీఫ్ మొదలైంది. కానీ పిల్లల చదువుకు సాయం లేదు. ఇటు అన్నదాత సుఖీభవ కింద రైతులకు సాయం అందించలేదు. అసలు ఈ ఆర్థిక సంవత్సరానికి అందించే ఉద్దేశం ఉందా? లేదా? అన్నది తెలియాలి. మంత్రులు మాత్రం అడపాదడపా ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై ప్రజల నుంచి విమర్శలు ప్రారంభమవుతున్నాయి.ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణమవుతున్నాయి ఈ పరిణామాలు2019లో జగన్ అధికారంలోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో నవరత్నాలు కింద హామీలు ఇచ్చారు. అందులో ఒకటి అమ్మ ఒడి. ఇలా అధికారంలోకి వచ్చారో లేదో.. తొలి ఏడాది అమ్మ ఒడి అమలు చేశారు. ప్రతి కుటుంబంలో చదువుకుంటున్న పిల్లల్లో ఒకరికి అమ్మ ఒడిని వర్తింపజేశారు. తొలి ఏడాది 15 వేల రూపాయలు అందించారు. అందులో 1000 రూపాయలు ను పాఠశాల నిర్వహణకు గాను కోత విధించారు. అటు తరువాత వరుసగా మూడేళ్ల పాటు అమ్మ ఒడిని అమలు చేయగలిగారు. అయితే ఈసారి 13000 లబ్ధిదారుల ఖాతాలో.. రెండు వేల రూపాయలను మాత్రం పాఠశాల నిర్వహణ ఖర్చులకు గాను తీసుకున్నారు. అయితే తాను అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకు సాయం చేస్తానని చంద్రబాబు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటుతున్నా ఇంతవరకు అమలు చేయలేదు.అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా పేరును మార్చారు. అన్నదాత సుఖీభవ గా మార్చి దాని వెబ్సైట్ను సైతం మార్చేశారు. దీంతో ఈ ఖరీఫ్ నుంచే అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20,000 అందుతుందని ఆశించారు. కానీ ఖరీఫ్ దాటిపోతోంది. ఇంతవరకు అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టా లేదు. కనీసం సన్నాహాలు కూడా చేయలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వంతో పని లేకుండా కేంద్రం పిఎం కిసాన్ సామాన్ నిధిని కొనసాగిస్తుంది. రేపు రైతుల ఖాతాలో కేంద్ర సాయం కింద రెండు వేల రూపాయలు జమ కానుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇస్తామన్న నగదు సాయం మాత్రం అందకుండా పోతుంది. దీనిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అన్నింటికీ మించి ఈ రెండు పథకాలు కీలకంగా ఉన్నాయి. ప్రజల్లో మాత్రం ఆ స్థాయిలో సంతృప్తి కనిపించడం లేదు. మిగతా పథకాల పేరు చెప్పి కాలం గడిపేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# మీ గుండె పదిలంగా ఉండాలంటే.. రోజూ ఈ మూడు తప్పనిసరి చేయండి







కొన్ని కొన్ని సార్లు మనం చేసే పనులు మనకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయి. మనుసుకు హాయిని కలిగించి ఒత్తిడిని తగ్గిస్తుంటాయి. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం, బాధలో ఉన్నవారిని నవ్వించడం, ఇతరులపట్ల మర్యాదపూర్వకంగా ఉండటం, పనుల్లో స్నేహితులు కుటుంబ సభ్యులకు సాయం చేయడం..సమాజంకోసం స్వచ్ఛందంగా పనిచేయడం, చెట్లు నాటడం.. ఇలా కొన్ని మనుసుకు నచ్చిన అర్ధవంతమైన పనులు చేయడం ద్వారా మానసికంగా హాయిని కలిగిస్తాయి. ఇలాంటి మంచి పనులు కొనసాగిస్తుంటే..మీ జీవనంలో నాణ్యత మెరుగుపడటమే కాకుండా ఆరోగ్యం గా ఉండేం దుకు ఎంతో సాయంగా ఉంటాయంటున్నారు డాక్టర్లు. మనం చేసే పనులు మనకు ఎంతో ఉత్సాహాన్ని అందించడమే కాకుండా మనుసుకు హాయిని కలిగించి ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉందంటున్నారు డాక్టర్లు. అది మన ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గుండెపైనా.ఇలాంటి అర్ధవంతమైన పనులు గుండె పనితీరుపై ఎలా ప్రభావం చూపుతాయో వివరణ కూడా ఇచ్చారు. అర్ధవంతమైన పని గుండె పనితీరును మెరుగుపరు స్తుందట. మానసికంగా , శారీరకంగా వారి విలువలకు అనుగుణంగా పనిచేస్తే వ్యక్తులు సంతోషంగా, సంతృప్తిగా ఉంటారు.ఇది శరీరంలోని ఒత్తిడి పెంచే హార్మోన్లను తగ్గిస్తుంది. దీంతో బ్లడ్ ప్రెజర్ తగ్గుతుంది.అది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండెపోటు రాకుండా నివారిస్తుందంటున్నారు.

అర్ధవంతమైన పని చేసే వ్యక్తులు ఒత్తిడి లేకుండా ఉండగలుగుతారట. కొన్ని అధ్యయనాల్లో చేసే పనితో సంతృప్తి చెందిన ఉద్యోగులు కూడా తక్కువ ఒత్తిడిని కలిగి ఉంటారని తేలింది. వారి ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిందని అంటున్నారు. ఒత్తిడిలో ఉన్నప్పుడు మంచి ఆహారంతీసుకోకపోవడం, శారీరకంగా డల్ గా ఉండటం వంటి చెడు అలవాట్లకు దారితీస్తుందట. ఇష్టంగా పనిచేసినప్పుడు ఒత్తిడిని తగ్గిస్తుందంటున్నారు. కొంతమంది పొగతాగినప్పటికీ, మద్యంసేవించినప్పటికీ, చేసే సంతృప్తి కరమైన పనుల వల్ల వారి హృదయం శక్తి, ఆశావాదంతో నిండి ఉంటుందట.. తద్వారా వారి గుండె పదిలంగా ఉంటుందం టున్నారు. “అర్ధవంతమైన మంచి పనులు,రోజూ వ్యాయామం గుండె పనితీరుకు ఎంతో మంచిది.అలాంటి పనులు చేసేవారు ఆరోగ్యంగా ఉంటారు.సామాజిక సేవ, స్వచ్ఛంద సేవల పాల్గొనడం, సహోద్యోగు లతో సత్సంబంధాలు మనుసుకు హాయిని కలిగించడమే కాకుండా ఒంటరితనాన్ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయని” ముంబైలోని సర్ హెచ్ ఎన్ రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ కన్సల్టెంట్ కార్డియాక్ డాక్టర్ బిపిన్ చంద్ర భ్రామే చెబుతున్నారు.

# తిరుమల టూర్.. ఈ తీర్థ క్షేత్రాలను తప్పక చూడండి...

**కష్టాలు తీర్చే కొండబరాయుడు కొలువైన శేషాచల కొండల్లో ఇరవై ఆరు కోట్ల విద్య తీర్థాలున్నట్లు వెంకటాచల మహత్యం లో ఉంది. తీర్థం అంటే పావన జలం అని అర్థం. శ్రీనివాసుడు కొలువైన ఏడుకొండల్లో దాగిన తీర్థాల గురించి వరాహ, రామన, పద్మ, మార్కండేయ, స్కంద, ఆదిత్య, బ్రహ్మాండ, భవిష్యోత్తర, గరుడ పురాణాలు వివరిస్తున్నాయి. అన్ని కాలాల్లోనూ పర్వని ప్రకృతిలో, ఇంకాల పారే సెలయేళ్లతో కనిపిచే ఈ పుణ్యతీర్థాలు దర్శించుకున్నా, ఇక్కడ పుణ్యస్నానమాచరించినా ముక్తి కలుగుతుందని భవుల విశ్వాసం, బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు వీటిని చూడచ్చు.**




చుట్టూ గుండ్రవి, ఎత్తైన రాతి కొండలు. మధ్యలో రాతిబండ. పైనుంచి చూస్తే రాతి కుండలా కనిపిస్తుంది. తిరుమల శ్రీవారి ఆలయానికి వాయవ్య దిక్కులో ఉంది. పాపవినాశనం డ్యాం మీదుగా పశ్చిమ దిక్కులోని అడవిలో ఏడు కిలోమీటర్లు నడిస్తే ఈ తీర్థాన్ని చేరుకోవచ్చు. ముక్తిమార్గాన్ని ఇచ్చే సప్తతీర్థాల్లో ఇది ఒకటి. ఈ తీర్థంలో స్నానం చేస్తే పాపాలు నశించి మోక్షమార్గం సిద్ధిస్తుంది. ఈ దారిలో సైకస్, శతావధి మొక్కలు కనిపిస్తాయి. వీటితోపాటు అరుదైన మగసిరిగడ్డలు కనిపిస్తాయి. పసుపురాతి, కడప బండలు దాటితే ఈ జలపాతం కనిపిస్తుంది.

**ఆకాశగంగ :** తిరుమల నుంచి 3.5 కిలోమీటర్ల దూరంలో ఉంది, ఆకాశరాజు తన కుమార్తె పద్మావతీదేవికి వెంకటేశ్వరస్వామికి పెళ్లి చేసే టైంలో గంగను స్మరించి కన్యాదానం చేశారని స్కంద పురాణంలో ఉంది. అప్పుడు గంగ భూమిపైకి వచ్చిందట. అలా ఆకాశరాజు గంగను రప్పించడంవలన ఈ తీర్థానికి ఆకాశగంగ అనే పేరు వచ్చిందని చెబుతుంటారు. ఈ తీర్థానికి ఆర్టీసీ, ప్రైవేట్ వెహికల్స్ వెళ్లవచ్చు.

**జపాలి:** ఆకాశగంగ తీర్థం దగ్గరలోనే ఉంది. పూర్వం ఇక్కడ జపాలి మహర్షి దీక్ష చేశాడు. ఆ దీక్షకు మెచ్చి ఆంజనేయ స్వామి స్వయంభువుగా వెలిశారని స్థల పురాణం చెప్తుందిన ఆలయానికి తూర్పున శ్రీరామ తీర్థం.. పడమర సీతమ్మ తీర్థం ఉన్నాయి. ఈ తీర్థంలో స్నానమాచరించిన భక్తులకు పంచ మహాపాతకాలు తొలగిపోతాయట. ఇక్కడికి వెళ్లాలంటే కిలోమీటరు వరకు నడవాలి.

**పాపవినాశనం:** తిరుమల ఆలయానికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ స్నానమాచరిస్తే పాపాలు పోయి కోరికలు నెరవేరతాయని అంటుంటారు, అందుకే పాపవినాశనం అని పేరొచ్చింది. పూర్వం ఆ తీర్థంలో జలధాక ఉధృతంగా ఉండేది. తిరుమలలో నీటి అవసరాల కోసం 1983 లో ఇక్కడ డ్యాం కట్టారు. దాంతో వాటర్ స్టోరేజ్ వల్ల ఈ తీర్థానికి వెళ్లే అవకాశం లేకుండా పోయింది. కాని ఆ లోటు తీర్చేందుకు దేవస్థానం ఆర్టిఫిషియల్ గా మరో తీర్థం కట్టించింది. ఇక్కడ గంగా భవానీ... ఆంజనేయ స్వామి విగ్రహాలున్నాయి.

**సనకసనందన:** పాపవినాశనం డ్యామ్ మీదుగా గుట్ట ఎక్కి కిలో మీటరు నడిస్తే ఈ తీర్థం కనిపిస్తుంది, సనకసనందాది యోగులు ఇక్కడ తపస్సు చేసి వైకుంఠప్రాప్తి పొందారు. అందువల్ల ఇది సవకసనందన తీర్థంగా పిలవబడుతోంది. ఈ తీర్థం మీదుగానే రామకృష్ణ తీర్థం, తుంబురు తీర్థం, తాంత్రికలోయ తీర్థాలకు వెళ్లాలి.

**చక్ర తీర్థం:** శిలాతోరణానికి ఉత్తరం దిక్కున కొండల మధ్య చక్రతీర్థం ఉంది. ఇక్కడ చక్రతాళ్వార్ ( సుదర్శన చక్రం) శిలారూపంలో రాతిబండపై ఉంటుంది. వేంకటేశ్వరస్వాబి శిలావతార సమయంలో చక్రతాళ్వార్ ఈ తీర్థంలో స్నానమాచరించి శ్రీవారిని అలంకరించినందువల్ల దీనికి చక్రతీర్థం అని పేరొచ్చింది. ఇక్కడ స్నానం చేస్తే భూత, రాక్షస బాధలు తొలగిపోతాయట.

**తుంబురు:** తిరుమలకు 11 కిలోమీటర్ల దూరంలో ఉంది. శేషాచలంలో వెలిసిన తీర్థాల్లో ఇది చాలా ప్రత్యేకమైనది. తుంబురుడు అనే గంధర్వుడు ఇక్కడ స్నానం చేసి విష్ణులోకం వెళ్లాడు, అందుకే ఈ తీర్థాన్ని తుంబరురు కోన తీర్థమని పిలుస్తుంటారు, ఇక్కడి ప్రకృతి భక్తులను పరవశింప చేస్తుంది, కొండ రెండుగా చీలినట్లు ఉంటుంది.

**గోగర్భ:** త్రేతాయుగంలో పాండవులు ఆది వరాహస్వామిని దర్శించడానికి గోగర్భ తీర్థం దగ్గరే య్జ యాగాదులు చేశారట. ఈ విషయాన్ని అక్కడి రాళ్లపై చెక్కిన బొమ్మలు తెలుపుతున్నాయి. అందుకే దీనిని పాండవ తీర్థమని పిలుస్తారు. ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న తీర్థానికి రోడ్డుమార్గం ఉంది. ఆర్టీసీ, ప్రైవేట్ వెహికల్స్‌లో ఇక్కడికి వెళ్లవచ్చు.

**రామకృష్ణ:** రామకృష్ణ తీర్థం ఆలయానికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉంది, తిరుమల క్షేత్రంలో చాలా ముఖ్యమైనది. పూర్వం వెంకటాద్రిలో రామకృష్ణుడనే మహర్షి కఠోర తపస్సుతో స్వామి కృపను పొందాడట. అందుకే దీనిపేరు రామకృష్ణ తీర్థంగా సార్ధకమైంది, ఈ తీర్థంలో భక్తి శ్రద్ధలతో స్నానమాచరిస్తే భక్తులకు అనంత పుణ్యఫలాలు సిద్ధిస్తాయట.

# అవునా నిజమా : గాడిద చీజ్ ధర తెలిస్తే కళ్లు తేలేస్తారు.. ఈ చీజ్ తయారీ దేవ రహస్యం అంట..

*ఛీ... గాడిద పాలతో చీజ్ ! ఇంతకీ తింటారా? అని ఎవరైనా అంటే.. వాళ్లకు అసలు విషయం తెలియదనుకోవాలి. ఎందుకంటే కిలో చీజ్ ధర 1100 డాలర్లట. అంటే భారతీయ కరెన్సీలో చెప్పాలంటే సుమారు 92 వేల రూపాయిలు. . కనీసం ఓ యాభై గ్రాములైనా కొనుక్కొని తినేందుకు దేశవిదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు సెర్బియాకు వెళ్తారు. ఎందుకంటే డాంకీ చీజ్ దొరికేది ఆ ఒక్క దేశంలోనే కాబట్టి. ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు నొవాక్ జొకోవిచ్ ఈ చీజ్ నే తింటాడట. తన రెస్టారెంట్లలోనూ ఈ చీజీనే వాడతాడట. ఇంతకీ గాడిద పాల చీజ్లో అంత ప్రత్యేకత ఏముంది? అంత రేటెందుకు? అనే విషయాలు తెలుసుకుందాం. . .*




ఒకప్పుడు ఊళ్లలో గాడిదపాలు అమ్మేందుకు వచ్చేవారు. ఈ మధ్య పట్టణాల్లో కూడా అక్కడక్కడా అమ్ముతున్నారు. చిన్నపిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచుతాయనే నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు గాడిదపాలు తాగించేవారు. ఇంటిముందుకే గాడిదను తీసుకొచ్చి, మనముందే పాలు పిండి.. వేడి వేడి పాలను పిల్లల గొంతులో పోస్తారు. అయితే సెర్బియా దేశంలో సిమిక్ అనే పెద్దమనిషి గాడిద పాలతో చీజ్ తయారు చేసి అమ్ముతున్నాడు. దానికి ఎంత డిమాండ్ ఉందంటే... ఓ యాభై గ్రాముల చీజ్ తినేందుకే సెర్బియా వెళ్లేవారు కూడా ఉన్నారంటే ఇక మీరే అర్ధం చేసుకోండి

సెర్బియా ప్రాంతీయ పార్లమెంట్ సభ్యుడిగా చేశాడని చాలా తక్కువమందికి తెలుసు. కానీ... గాడిద పాలతో తయారు చేసే చీజ్ అమ్మేవ్యక్తిగా మాత్రం ప్రపంచవ్యాప్తంగా చాలామంది గుర్తుపడతారు. సిమిక్ ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం చాలా గమ్మత్తుగా జరిగింది.

సెర్బియా రాజధాని బెట్ గ్రేడ్ కు 80 కిలోమీటర్ల దూరంలో ఉండే ఓ నేచర్ రిజర్వ్ ఫారెస్ట్ ను సిమిక్ కాపలా కాసే పనిలో ఉండేవాడు. ఆ ఫారెస్ట్ లో ఆయనకు అన్నిరకాల జంతువులు కనిపించినా గాడిదలు మాత్రం ఎక్కడా కనిపించలేదు. దీంతో ఓ 20 గాడిదలను స్వయంగా కొని, ఫారెస్ట్ లో వదిలేశాడు. కొన్నిరోజుల తర్వాత ఇంటి ఖర్చుల కోసమని గాడిద పాలను అమ్మడం మొదలు పెట్టాడు. అయితే వాటిని కొనేందుకు పెద్దగా ఎవరూ ఇష్టపడేవారు కాదు.. అప్పుడే ఆయనకు ఓ ఆలోచన వచ్చింది. గాడిద పాలతో చీజ్ తయారు చేసి అమ్మితే ఎలా ఉంటుంది? అని వెంటనే చీజ్ తయారీని మొదలుపెట్టి, అమ్మడం మొదలుపెట్టాడు. కొనేందుకు జనాలు ఎగబడడంతో గాడిదలతో ఓ డెయిరీని ఏర్పాటు చేసి, చీజ్ తయారు చేస్తూ అమ్ముతున్నాడు.

### ఈ చీజ్ తయారీ దేవ రహస్యం...

నిజానికి గాడిద పాలతో చీజ్ తయారు చేయలేం. ఎందుకంటే పాలు తోడుకునేందుకు అవసరమైన ‘కేసిన్’ అనే ప్రొటీన్ గాడిద పాలలో ఉండదు. అయితే ఓ నిపుణుడి సాయంతో గాడిద పాలను కూడా చీజ్ గా మార్చే ప్రక్రియను కనుగొన్నాడు.. అదేంటో చెప్పమని ఎవరడిగినా ‘అదో దేవ రహస్యం’ అంటూ దాటవేస్తాడే తప్ప.. ఇప్పటి దాకా ఎవరికీ చెప్పలేదు. ఒక్కోసారైతే అది నాకు కూడా తెలియదు. మా వంటవారికి మాత్రమే తెలుసని చెబుతాడు..

### అంత ధర ఎందుకు?

గాడిద పాలు ఆరోగ్యానికి మంచివని. చాలామంది నమ్ముతారు. అలాంటి గాడిద పాలతో చేసిన చీజ్ కావడంతో సహజంగానే దానికి డిమాండ్ పెరిగింది. పైగా ప్రపంచంలో మరెక్కడా దొరక్కపోవడం కూడా సిమిక్కు కలిసొచ్చింది. చీజ్ తయారీ విధానం కూడా రహస్యంగానే ఉంచుతూ, దాని ధరను అంతకంతకూ పెంచుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. అయితే పాల ఎగుమతిపై సెర్బియాలో ఆంక్షలు అమల్లో ఉండడంతో విదేశాలకు ఎగుమతి చేయలేకపోతున్నాడు. దీంతో ఈ చీజ్ తినాలనుకునేవారు సెర్బియాకు వెళ్లి తినాల్సిందే. అందుకే గాడిద పాల చీజ్‌కు అంత డిమాండ్.

### 50 గ్రాములే ఎందుకు?

తన దగ్గర ఉన్న 250 గాడిదల పాలతో రోజంతా కష్టపడితే 15 కిలోల చీజ్ మాత్రమే తయారవు తుందట. దానిని 50 గ్రాముల చొప్పున ప్రత్యే కంగా ప్యాక్ చేసి అమ్ముతారు. అంత తక్కువ మొత్తమే ఎందుకు? అని అడిగితే... ‘ఈ చీజు 50 గ్రాములకు మించి తినలేం. దీనిని కూడా పది మంది తినొచ్చు. రుచి అద్భుతంగా ఉన్నా.. ఎక్కు వగా తినడం కష్టం. పైగా ధర కూడా ఎక్కువ అంటాడు సిమిక్.

# జనసేన విస్తరణ దిశగా పవన్

**విజయవాడ, అక్టోబరు 5, పెన్ పవర్:** రాజకీయాలు ఎంత విచిత్రంగా ఉంటాయంటే ఏదో సినిమాలో చెప్పినట్టు " లైట్ ఎక్కడో ఉంటుంది.. దాని స్విచ్చు ఇంకెక్కడో ఉంటుంది". నాయకుల స్పీచ్ గమనిస్తే యథాలాపంగా మాట్లాడిన మాటల వెనుక చాలా పెద్ద వ్యూహమే కనపడుతుంది. దానికి పవన్ కల్యాణ్ వారాహి డిక్లరేషన్ ప్రసంగం బెస్ట్ ఎగ్జాంపుల్. ఎక్కడో ఆవు నెయ్యి కల్తీ దగ్గర మొదలైన రచ్చ పవన్ సనాతన ధర్మం కోసం తమిళంలో నిప్పులు చెరిగిన వరకు చేరుకుంది. సనాతన ధర్మ బోర్ట్ అనీ ధర్మ పరిరక్షణ అనీ పవన్ చాలా అంశాల మీదే మాట్లాడినా అసలు టార్గెట్ మాత్రం తమిళ రాజకీయ చిత్రమే అని అర్థమయిపోతుంది అంటున్నారు విశ్లేషకులు.పవన్ కల్యాణ్ ఎంత తెలివైనవాడు అంటే అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న వారు కూడా ఆయన వ్యూహం ఏంటి అనేది సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు. ఆయన ఆవేశమంతా ఏదో జగన్ మీదనో.. తిరుమలలోని ఆ కల్తి నెయ్యి వివాదం మీదనో అని భావించారు. కానీ ఆయన తన పార్టీని విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తున్న సంగతి స్పష్టమైపోయింది. ఫక్తు ద్రవిడ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే తమిళనాడులో ఆల్టర్నేటివ్ పొలిటికల్ థాట్‌ను బిల్డ్ చేసే పనిలో పవన్ ఉన్నట్టు తెలిసిపోతుంది. తమిళనాడులో ఎంట్రీ ఇవ్వడం కోసం జాతీయ పార్టీలు చాలా ప్రయత్నించాయి. కానీ ఎంజీఆర్,కరుణానిధి కాలం నుంచి కూడా అది వర్కౌట్ కాలేదు. వారిద్దరనే కాదు తర్వాత కాలంలో జయలలిత, కరుణానిధి మధ్య ఎంతటి పొలిటికల్ వైరం నడిచినా బయట వ్యక్తులని వారు ఎంటర్ కానివ్వలేదు. మధ్యలో శరత్ కుమార్, విజయ కాంతుల లాంటి వాళ్ళు పార్టీలు పెట్టినా స్థానిక అంశాల మీదనే ఫోకస్ చేశారు. అంతే కానీ యాంటీ ద్రవిడియన్ థాట్ ఏ మాత్రం తమిళనాట ఎంకరేజ్ చేయలేదు. పోనీ వాళ్లందరి హవా ముగిసిపోయిన తర్వాత అంటే కరుణానిధి, జయలలిత మరణంతో తమిళ రాజకీయాల్లో ఒక ఖాళీ ఏర్పడింది. దీన్ని అవకాశంగా తీసుకుందామనే జాతీయ పార్టీలకు స్టాలిన్ అడ్డుగా నిలబడ్డారు. శశికళ, అన్నామలైల ద్వారా తమిళనాట ప్రయోగం చేద్దామనుకున్న బీజేపీ బోల్తా పడింది. లేటెస్ట్‌గా తమిళ దళపతి విజయ్ సినిమాలకు బ్రేక్ ఇచ్చి రాజకీయాల్లోకి వచ్చారు. మరో రెండేళ్లలో జరిగే తమిళనాడు ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, విజయ్ పార్టీ ఎఐఐ






మధ్యే ఉండే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. విజయ్ కూడా తన సినిమాల ద్వారానో, అభిప్రాయాల ద్వారానో పూర్తిగా ద్రవిడ భావజాలాన్ని ప్రకటిస్తూ వచ్చారు. "మెర్సల్" సినిమాలో ఊ పై తను పేల్చిన డైలాగ్స్ దేశవ్యాప్తంగా పెద్ద చర్చనే రేపాయి. ఆ టైంలో ఢిల్లీ పెద్దల ఆగ్రహానికి గురైన ఘటనలు కథనాలుగా చూసాం. మరోవైపు స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ తమిళనాడు ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రస్తుతం ఉన్నారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ ఆయన ఇచ్చిన స్టేట్మెంట్ ఏ రేంజ్‌లో ప్రకంపనలు సృష్టించాయో తెలిసిందే. సో భవిష్యత్తులో తమిళనాడులో పార్టీలు తమలో తాము ఎంతగా కొట్లాడుకున్నా మత ఆధారిత రాజకీయాలవైపు మొగ్గు చూపే ఛాన్స్ లేదు. దీనినే ఒక అవకాశంగా పవన్, ఆయన సన్నిహితులైన ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారని సమాచారం.అసలు తమిళనాడు అనేది పొలిటికల్‌గా జాతీయ పార్టీలకు చాలా అవసరం. యూపీఏ కావొచ్చు, ఎన్డీఏ కావొచ్చు వాళ్లు ప్రవేశపెట్టే చాలా నిర్ణయాలకు తమిళ ఎంపీల మద్దతు అవసరం. 39 మంది ఎంపీలు ఉన్న తమిళనాడు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఏకతాటిపైనే ఉంటూ వచ్చింది. పార్టీలు వేరైనా రాష్ట్ర ప్రయోజనాలు అంటే మాత్రం ఏకమైపోతారు అక్కడి రాజకీయ నేతలు. అందుకే జాతీయ పార్టీల వ్యూహాలు అక్కడ పనిచేయడం లేదు. పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు ఇలా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించినది ఏదైనా సరే కేంద్ర ముక్కుపిండి మరీ తమిళ పార్టీలు పట్టుకెళ్ళిపోతాయి. అందుకే ఎలాగైనా సరే తమిళ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి పట్టు బిగించాలనేది పవన్, ఆయన ఢిల్లీ స్నేహితుల అజెండాగా కనబడుతోంది.తన సనాతన ధర్మ పరిరక్షణ ప్రసంగాలతో సంచలనం సృష్టిస్తున్న పవన్ మొదట్లో తమిళ నటుడైన కార్తీ, అక్కడ బాగా పట్టున్న ప్రకాష్ రాజ్‌ను టార్గెట్ చేసినట్టు కనిపించినా.. నిన్న పేరు చెప్పకపోయినా ఉదయనిధి స్టాలిన్‌ను విమర్శించినా తమిళ రాజకీయాలను దృష్టిలో పెట్టుకునే అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అన్నామలై లాంటి వాళ్ళ ఆవేశ పూరిత రాజకీయాల ద్వారా తమిళ ప్రజల్లోని ఒక సెక్షన్‌లో ప్రభావం పెంచుకుంది బీజేపీ. ఇప్పుడు సినీ రంగంలో పవర్ స్టార్ స్థాయిలో ఉన్న తమ స్నేహితుడు పవన్‌ని ఉపయోగించుకుని తమిళనాట బాగా చొచ్చుకుపోయే వ్యూహం పన్నిందనేది పొలిటికల్ ఎనలిస్టుల అంచనా. దానికి తగ్గట్టుగానే పవన్ అడుగులు కదుపుతున్నారని అందుకే పనికట్టుకుని మరీ తమిళ ఇంటర్వ్యూలు, తమిళ స్పీచ్‌లు ఇస్తూ తమిళ ప్రజల అభిమానం పొందే పనిలో పడ్డారనే వాదన కూడా వినిపిస్తోంది. అసలే తమిళ నాట భాషాభిమానం, సినీ అభిమానం ఓ రేంజ్ లో సక్సెస్ అయిన ఫార్ములాలు. వాటికి తోడు సనాతన ధర్మ రక్షకుడిగా ఓ కొత్త వాదనతో తమిళ రాజకీయాల వైపు పవన్ అడుగులు వేస్తున్న దృశ్యం చాలా స్పష్టంగా కనబడుతుంది అన్న పొలిటికల్ అంచనాలు ఎంతమేర నిజమవుతాయో చూడాలి.

# కూటమిలో ఎవరికి వారే...

**నెల్లూరు, అక్టోబరు 5, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇటీవలే వంద రోజులు దాటింది. అయితే పిఠాపురం నుంచి ఆదోని వరకూ, ధర్మవరం నుంచి ఒంగోలు వరకూ కూటమి పార్టీల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. కూటమికి ముందు కుదిరిన పొత్తులతో మూడు పార్టీలు ఏకమై జగన్ ప్రభుత్వాన్ని అయితే ఓడించగలిగారు కానీ, తమ నియోజకవర్గంలో గెలిచిన నేతలు ఆధిపత్యాన్ని సహించలేకపోతున్నారు. ఇగోలు విభేదాలకు ప్రధాన కారణం. ఎవరి పార్టీ వారిదే. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. తమ పార్టీ క్యాడర్ కోసమే కూటమి పార్టీలు పట్టుబడుతుండటంతో మిత్రపక్షాలకు చెందిన నేతల్లో విభేదాలు రచ్చకెక్కాయని చెప్పక తప్పదు. ఇందులో ఏ పార్టీ నేతదీ తప్పు కాదు.ఎందుకంటే ఎవరి క్యాడర్ ను వారు కాపాడుకోవాలి. ఎవరి జెండాను వారు పదిలంగా ఉంచుకోవాలి. 2024 ఎన్నికలలో కూటమి పార్టీల క్యాడర్, నేతలు అందరూ కలసికట్టుగా పనిచేశారు. టిక్కెట్ దక్కకపోయినా కలసి మెలసి జెండాలను మోశారు. అయితే కూటమి పార్టీల మధ్య ఎన్నికల అనంతరం మాత్రం విభేదాలు అధినాయకత్వాలను కలవరపెడుతున్నాయి. ప్రధానంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహించే పిఠాపురంలోనూ టీడీపీ, జనసేనల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే సీటును త్యాగం చేసిన ఎస్‌వీఎస్ఎన్ వర్మ ప్రభుత్వం ఏర్పాటయిన నెల రోజుల నుంచే అసంతృప్తితో ఉన్నారు.అక్కడ జనసేన నేతలకు, వర్మకు మధ్య గ్యాప్ బాగా పెరిగింది. లోకల్ నాయకత్వం మధ్య అస్సలు పొసగడం లేదు. తాజాగా పిఠాపురం అర్బన్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలకు అమీతుమీ సిద్ధమవుతున్నారు టీడీపీ, జనసేన నేతలు. ఈ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరిగేవి అయినా అధికారం ఉన్న పార్టీలు డైరెక్టర్ల పదవులను పంచుకుని ఏకగ్రీవం చేసుకునే వీలుంది. ఐదు డైరెక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్ వెలువడగానే జనసేన నేతలు తమ అభ్యర్థులను రంగంలోకి దించారు. దీంతో వర్మ కూడా తన అనుచరులను పోటీకి దించి సై అన్నారు. రెండు పార్టీల నుంచి చెరో ఐదుగురు పోటీ చేస్తుండటంతో రెండు పార్టీల మధ్య పోటీ అనివార్యమయింది. ఒక రకంగా రెండు పార్టీలూ బలనిరూపణకు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 6వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.ఆదోని నియోజకవర్గంలో అక్కడి సిట్టింగ్ బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ మాజీ ఎమ్మెల్యే



మీనాక్షినాయుడుకు మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు పొడసూపాయి. ఇద్దరు వేర్వేరుగా ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో క్యాడర్ కూడా రెండుగా విడిపోయారు. ఆధిపత్య పోరే దీనికి కారణమని తెలుస్తోంది. ఇక ధర్మవరంలో బీజేపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు టీడీపీ నేతలకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. మున్సిపల్ కమిషనర్ నియామకం ఇందుకు కారణం. ఒంగోలులో టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. జనసేనలో చేరిన బాలినేని వదిలేది లేదని చెబుతున్నారు. ఇవి కేవలం ఉదాహరణ మాత్రమే అనేక నియోజకవర్గాల్లో కూటమి పార్టీల నేతల మధ్య రచ్చ రంబోలా పార్టీ అధినేతలకు తలనొప్పిగా మారనున్నాయి. ధర్మవరంలో ఎన్నికల ముందు వరకూ ఉన్న ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ను కాదని కూటమి ఏర్పడిన తర్వాత ఆ స్థానాన్ని బీజేపీకి కేటాయించింది. అప్పటి వరకూ తానే విజేత అని భావిస్తున్న నాటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సత్యకుమార్ ను ఎంపిక చేయడంతో గెలుపు తనదేనని భావించారు. అయితే టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు సమిష్టిగా పనిచేసి ధర్మవరంలో కేతిరెడ్డిని స్వల్ప ఓట్ల మెజారిటీతో ఓడించగలిగారు. మిగిలిన నియోజకవర్గాల్లో యాభై వేలకు పైన వచ్చి మెజారిటీలు ధర్మవరానికి వచ్చేసరికి మాత్రం రెండు వేలకు మించలేదు. అయినా అందరూ కలసి పనిచేయడంతోనే సత్యకుమార్ విజయం సాధించారు/అయితే అదృష్టం సత్యకుమార్ ఇంట్లోనే ఉంది. కేవలం ఎమ్మెల్యేగా గెలవడమే కాకుండా బీజేపీలో నమ్మకమైన నేతగా ఉన్న ఆయనకు చంద్రబాబు కేబినెట్ లో మంత్రి పదవి లభించింది.

హేమాహేమీలను పక్కన పెట్టారు. సత్యకుమార్ కు అత్యంత కీలకమైన వైద్య ఆరోగ్య శాఖను అప్పగించారు. కానీ సత్యకుమార్ మాత్రం వైసీపీ స్థానిక నేతలను దగ్గరకు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. టీడీపీ, జనసేన కంటే వైసీపీ నేతలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అక్కడ విమర్శలు బాహాటంగా చేస్తున్నారు. మరోవైపు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి ప్రధానమైన వారిని దూరం చేయడానికే సత్యకుమార్ వైసీపీ వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వ సమయంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డికి అనకూలంగా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను ధర్మవరానికి సత్యకుమార్ తీసుకురావడంపై టీడీపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. టీడీపీ కేంద్ర కార్యాలయానికి కూడా పెద్దయెత్తున ఫిర్యాదులు అందాయి. తమను వేధించిన కమిషనర్ ను సత్యకుమార్ కావాలనే మున్సిపల్ కమిషనర్ గా తీసుకు వచ్చారంటూ టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. మరోవైపు పరిటాల శ్రీరామ్ కూడా సత్య కుమార్ వ్యవహారశైలిపై అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఆయన బహిరంగంగా బయట పడకపోయినా, ఆయన వర్గీయులు మాత్రం రోడ్ల మీదకు వచ్చి ఆందోళనకు దిగడం ఇప్పుడు ధర్మవరంలో టీడీపీకి ఇబ్బందిగా మారింది. దీనిపై సత్యకుమార్ తో చర్చించి సమస్యను పరిష్కరించాలన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలిసింది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సీఐడీకి జెత్వానీ కేసు


**విజయవాడ, అక్టోబరు 5, పెన్ పవర్:** ఏపీలో వివాదంగా మారిన ఓ హీరోయిన్ కేసు ఇప్పుడు చేతికి వెళ్లబోతుందట. ఇప్పటికే బెయిల్ కోసం ఫైట్ చేస్తున్న ఆ ఆఫీసర్లకు..సీఐడీ గుబులు వెంటాడుతోందట. ఆ నటి కేసులో కొత్త కొత్త ట్విస్ట్‌లు ఉంటాయా.? ఇంకొందరు ఐపీఎస్ ఆఫీసర్స్ మెడకు చుట్టుకోబోతోందా.? పవర్‌లో ఉన్నప్పుడు ఏం చేసినా నడుస్తుంది. అనుకున్నోడి మీద కేసు పెట్టొచ్చు. తప్పు చేయనోన్ని కూడా ఇరకాటంలో పడేయొచ్చు. పర్మిషన్లు, చట్టాలు ఇవేవి అడ్డురావు. అందుకే అధికారం ఇచ్చే కిక్కే వేరు. అలాగని సమయం కలసి రాకపోతే అరాచకానికి మూల్యం చెల్లించుకోక కూడా తప్పదు. పవర్ చేతిలో ఉన్నప్పుడు ఏది పడితే అది చేశారు. ప్రభుత్వం మారింది. పాపాల చిట్ట బయటపడుతుంది. ఒకటా రెండా..స్యాండ్, మైన్, వైన్..చెప్పుకుంటూ పోతే పెద్ద కథే ఉంది. అంతేకాదు ఓ హీరోయిన్ కేసు కూడా కొందరు అధికారుల మెడకు చుట్టుకుంది. రేపోమాపో ముంబై నటి జత్వానీ కేసును సీఐడీకి ఇవ్వబోతున్నారట. దీంతో ఉన్న హెడెక్ చాలదని..ఇప్పుడు కొత్త లొల్లి వచ్చిపడబోతుందని పిసుక్కుంటున్నారట ఆ అధికారులు. మాకేం తెలియదని వాళ్లు.. మీ వెనక ఉన్నదెవరో చెప్పాలని పోలీసులు దీంతో రోజురోజుకు కేసు జఠిలం అవుతుంది. ప్రస్తుత పరిస్థితి చూస్తే హీరోయిన్ కేసులో ఆ అధికారులకు ముప్పుతిప్పలు తప్పేలా లేవు.ముంబై నటి జెత్వానీ కేసు దర్యాప్తును సీఐడీకి ఇస్తూ రేపోమాపో ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందంటున్నాయి ప్రభుత్వం వర్గాలు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు సీనియర్ ఐపీఎస్ పిఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్ని సస్పెండ్ అయ్యారు. మరికొందరు పోలీసు అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే నలుగురు పోలీసులతో పాటు సీనియర్ ఐపీఎస్ అధికారులు, మరో న్యాయవాది బెయిల్ కోసం హైకోర్టుకెళ్లారు. అయితే ఇంకో సీనియర్ ఐపీఎస్ అధికారి పాత్ర ఉందన్న ఆరోపణలతో ఈ కేసును సీఐడీ కి అప్పగించేందుకు సర్కార్ కసరత్తులు చేస్తోంది.ముగ్గురు అధికారుల సస్పెన్షన్, వారి మీద నమోదైన కేసులు ఒక ఎత్తు అయితే.. ఇప్పుడు ఈ ఎపిసోడ్‌లోకి మరో కొత్త కేరక్టర్ ఎంటరైందని అంటున్నారు. సీనియర్ ఐపీఎస్ ల మీద దర్యాప్తు జరుగుతున్న క్రమంలో మాజీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి పేరు కూడా తెరపైకి రావడం సంచలనం అవుతోంది. జెత్వానీ కేసులో నేరుగా నాటి డీజీపీ పేరు లేకున్నా.. పరోక్షంగా ఆయన వ్యవహారశైలిపైనే అధికార వర్గాల్లో చర్చ జరుగుతోందట. డీజీపీగా, స్టేట్ పోలీస్ బాస్‌గా ఈ కేసు విషయంలో ఏం జరుగుతోందో తెలిసి కూడా రాజేంద్రనాథ్ రెడ్డి ఆపలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎంక్వైరీ స్టార్ట్ అయితే..మాజీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి నోటీసులు ఇస్తారని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌సైడ్ టాక్ వినిపిస్తోంది. అంతేకాదు ఈ కేసులో సస్పెండ్ అయిన ఐపీఎస్ ఆఫీసర్లు పిఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా, విశాల్ గున్నిలపై గతంలో ఏమైనా ఆరోపణలు ఉన్నాయా..? అనే




కోణంలో కూడా ప్రభుత్వ పెద్దలు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. అందరికంటే ఎక్కువగా పిఎస్సార్ ఆంజనేయులు మెడకు ంఖఖూఅలో జరిగిన వ్యవహారాలు చుట్టుకోబోతున్నట్టు టాక్.గ్రూప్స్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు.. వాల్యుయేషన్‌లో రకరకాల పద్దతులను ఫాలో అయ్యారనే అభియోగాలను తెరమీదకు వస్తున్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి మరింత సమాచారం సేకరించడంతో పాటు.. అవసరమైన సాక్ష్యాలను కూడా సిద్ధం చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి రాష్ట్ర పోలీస్ వర్గాలు. ఇదే జరిగితే పిఎస్సార్ మరిన్ని కేసుల్లో ఇరుక్కోవడం ఖాయమని అంటున్నారు. ఇలా జెత్వానీ కేసు కొత్త పుంతలు తొక్కబోతోంది. ముందు ముందు ఇంకెన్ని ట్విస్ట్‌లు ఉంటాయో, ఏయే మలుపులు తిరుగుతాయోనన్న ఉత్కంఠ పెరుగుతోంది.

## ఇలా అయితే ఎలా...
## వైసీపీ కేడర్ అంతర్మథనం

**కడప, అక్టోబరు 5, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై దృష్టి పెట్టకపోవడంపై పార్టీలో నేతల మధ్య చర్చ జరుగుతుంది. ఓటమి తర్వాత నేతలు ఓపెన్ అయిపోతున్నారు. జగన్ ఇలాగే వ్యవహారశైలి కొనసాగిస్తే పార్టీ ఎదగడం కష్టమేనని అంటున్నారు. ఎన్నికల వేళ తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుని ఇప్పటికైనా నేతలకు పట్టున్న నియోజకవర్గాల్లో వారిని ఇన్‌ఛార్జులుగా నియమిస్తే క్యాడర్ ను కాపాడుకుంటారని చెబుతున్నారు. కానీ జగన్ కు మాత్రం ఇగో అడ్డం వస్తున్నట్లుంది. అందుకే ఆయన నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల నియామకంపై ఎలాంటి నియామకాలు చేపట్టలేకపోతున్నారు. జిల్లా అధ్యక్షులను మాత్రమే నియమిస్తూ మళ్లీ నేతలపై పెత్తనానికి కొందరిని వదులుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలను అనేక మందిని నియోజకవర్గాలను బదిలీ చేశారు. ఒకరి నియోజకవర్గాలకు వేరే వారిని అప్పగిస్తూ టిక్కెట్లను కేటాయించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో జగన్ వ్యూహం బెడిసి కొట్టింది. కేవలం పదకొండు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినా ఫలితం లేదు. వారిపై వ్యతిరేకత ఉందని మార్చారనుకున్నారు కానీ, తన ప్రభుత్వంపై ప్రజల్లో ఇంతటి వ్యతిరేకత ఉందని ఊహించ లేకపోయారు. అంచనా ఊహకు కూడా అందకపోవడంతోనే జగన్ అలాంటి నిర్ణయం తీసుకున్నారు. అంతా ఐప్యాక్ టీం చెప్పినట్లే చేశానంటూ చేతులు దులిపేసుకున్నారు. దీంతో అయిష?టంగానే ఆ నియోజకవర్గాలకు వెళ్లిన నేతలకు ఓటమి ఎదురు కావడంతో అక్కడ పార్టీని పట్టించుకోవడం మానేశారు. పాత వారు కూడా వదిలేశారు. దీంతో ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ అనాథలుగా మారిపోయారు. నేతలు లేక క్యాడర్ కూడా చెల్లాచెదురు కాకముందే అక్కడ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించాల్సిన అవసరం ఉందన్నది పార్టీ నేతల అభిప్రాయం. పాత వారికే తిరిగి అవకాశమిస్తే వారు తిరిగి ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేస్తారంటున్నారు. కానీ జగన్ మాత్రం పార్టీని పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో ఆ నియోజకవర్గాల్లో నేతలు లేకపోవడంతో క్యాడర్ ను కూటమి ఎమ్మెల్యేలు లాగేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ ఇలా చేతులు ముడుచుకుని కూర్చుంటే రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీస పోటీ ఇచ్చేందుకు కూడా అవకాశముండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇప్పటికీ వైసీపీని అభిమానించే క్యాడర్ అనేక మంది ఉన్నప్పటికీ వారికి అండగా నిలిచే నేత లేక డీలా పడిపోయింది. మరోవైపు అధికారంలో ఉన్నపార్టీ హామీలను అమలుపర్చకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరింది. దానిని క్యాష్ చేసుకునేందుకు లీడర్లు అవసరం. కానీ జగన్ ఇలా కాలయాపన చేస్తూ వెళితే పార్టీ చేతుల్లో నుంచి చేజారిపోతుందన్న ఆందోళన నేతల్లో కనిపిస్తుంది కాని జగన్ లో మాత్రం వీసమెత్తు కనిపించడం లేదని, తిరిగి తనవల్లనే పార్టీ పుంజుకుంటుందన్న ధోరణిలో ఉన్నారంటున్నారు నేతలు. మరి జగన్ తీసుకునే నిర్ణయంపైనే పార్టీ ఆధారపడి ఉంటుందన్నది పార్టీ బలంగా వినిపిస్తున్న టాక్.



## భారీ స్కెచ్ తో ఢిల్లీకి చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు 5, పెన్ పవర్:** కేంద్రంలో ఈసారి చంద్రబాబు పాత్ర పెరిగింది.గత ఐదేళ్లుగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో అధికారానికి దూరం కాగా..కేంద్రంలో కూడా పరపతి తగ్గింది. అటు బిజెపి అగ్రనేతలు పట్టించుకోలేదు. వారిని కాదని ఇతర జాతీయ పార్టీలతో సంబంధాలు ఏర్పరచుకోలేదు చంద్రబాబు. అయితే ఈ ఎన్నికల్లో అనూహ్యంగా చంద్రబాబు ఇమేజ్ పెరిగింది. రాష్ట్రంలో ఒంటరిగానే టిడిపి 134 అసెంబ్లీ స్థానాలను సాధించింది. కూటమిపరంగా 164 సీట్లతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ సొంతంగా 16 ఎంపీ సీట్లలో గెలిచింది. కూటమిపరంగా 21 సీట్లతో సత్తా చాటింది. అయితే గత రెండుసార్లు కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ సొంతంగానే అధికారంలోకి రాగలిగింది. కానీ ఈసారి మెజారిటీకి అల్లంతా దూరంలో నిలిచిపోయింది బిజెపి బలం. సరిగ్గా అటువంటి సమయంలోనే నేనున్నాను అంటూ చంద్రబాబు ఎన్డీఏ ఊపిరిలూదారు.మూడోసారి ఎన్డీఏ సుస్థిరతకు చంద్రబాబు అవసరం అనివార్యంగా మారింది. దీంతో చంద్రబాబు ఇమేజ్ అమాంతం పెరిగింది. కేంద్ర ప్రభుత్వంలో టిడిపి చేరింది. టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి భాగస్వామ్యం అయ్యింది. అయితే చంద్రబాబు ఇక్కడే ఒక ఎత్తుగడ వేశారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ కేంద్రం సాయాన్ని పొందేలా పక్కాగా ప్లాన్ చేశారు. అందులో భాగంగానేఅమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం దొరికింది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సైతం నిధుల కేటాయింపు జరిగింది. ఈ ఐదేళ్లపాటు ఇలానే సాఫీగా వెళ్లిపోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. వీలైనంత వరకు భారీగా కేంద్రం నుంచి నిధులు సమీకరణ చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్న ప్రతిసారి రాష్ట్రానికి ఏదో ఒక ప్రయోజనందక్కుతూ వస్తోంది.ఈ తరుణంలో ఈ నెల ఏడున చంద్రబాబు ఢిల్లీ వెళ్ళనున్నారు. దీంతో కేంద్ర సాయం పై ఇప్పుడే చర్చ ప్రారంభం అయ్యింది.చంద్రబాబు రెండు రోజులు పాటు ఢిల్లీలో ఉండనున్నారు. ఈనెల 7న ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. 8వ తేదీ సాయంత్రం తిరిగి అమరావతికి వస్తారు. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా విశాఖ ఉక్కు పై కేంద్ర ఆర్థిక, ఉక్కు శాఖల మంత్రుల ఆధ్వర్యంలో జరిగే కీలక సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో భేటీ అవుతారని తెలుస్తోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఏపీకి రావలసిన కీలక ప్రాజెక్టులతోపాటు అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం పై వారితో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను చంద్రబాబు కలిసి చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విశాఖ రైల్వే జోన్ తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. కేంద్రం ఆమోద ముద్ర వేసిన విషయం విధితమే. విశాఖ రైల్వే జోన్ భూమి పూజ ముహూర్తం పై రైల్వే శాఖ మంత్రి తో చర్చించబోతున్నట్లు సమాచారం. రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు, పోలవరం అంశం పైన చర్చించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి వరద సాయంతో పాటు ఇతర కేంద్ర ప్రాజెక్టులు, ఏపీకి సంబంధించిన ముఖ్య అంశాలపై కేంద్ర పెద్దలతో సీఎం చర్చిస్తారని అధికార వర్గాలు చెబుతున్నాయి.



## మానేరు వాగులో మహిళ ఆత్మహత్యాయత్నం కాపాడిన కానిస్టేబుల్

**కరీంనగర్ పెన్ పవర్:** సిరిసిల్ల సమీపంలోని మానేర్ వాగులో దూకి అంబెడ్కర్ నగర్ కు చెందిన మహిళాలక్ష్మి ఆత్మహత్యాయత్నం చేసింది. మహిళను కానిస్టేబుల్ దేవరాజు కాపాడాడు. మనసు బాగాలేక కుటుంబ సమస్యలతో ఆత్మహత్యకు యత్నించినట్లు మహిళ తెలిపింది. మహిళను కాపాడిన కానిస్టేబుల్ దేవరాజును ఎస్పీ అఖిల్ మహజన్ అభినందించారు. చిన.

# 27 ఏళ్ల తర్వాత ఇరానీ కప్ గెలిచిన ముంబయి

**లక్నో వేదికగా ముంబయి, రెస్టాఫ్ ఇండియా మ్యాచ్**

**మ్యాచ్ డ్రా కావడంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా విజేతగా ముంబయి**

**ఓవరాల్‌గా ఇరానీ ట్రోఫీని 15 సార్లు గెలిచిన ముంబయి జట్టు**

**సర్ఫరాజ్ ఖాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు**




**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబయి జట్టు ఇరానీ కప్ విజేతగా నిలిచింది. రెస్టాఫ్ ఇండియాతో జరిగిన మ్యాచ్ డ్రా కావడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఆధారంగా ముంబయి విజేతగా అవతరించింది. దీంతో 27 ఏళ్ల తర్వాత ఆ జట్టు ఈ ట్రోఫీని సాధించినట్లైంది. ఇక ఓవరాల్‌గా ముంబయి జట్టు ఇరానీ ట్రోఫీని 15 సార్లు గెలిచింది.

మ్యాచ్ విషయానికి వస్తే... తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 537 పరుగుల భారీ స్కోర్ చేసింది. ముంబయి బ్యాటర్లలో సర్ఫరాజ్ ఖాన్ అజేయ ద్విశతకం (222 నాటౌట్) సాధించగా.. కెప్టెన్ అజింక్య రహానే (97) త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. మరో బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అర్ధ శతకం (57)తో రాణించాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్టాఫ్ ఇండియా 416 పరుగులకు ఆలౌట్ అయింది. అభిమన్యు ఈశ్వరన్ భారీ శతకం (191) సాధించగా, ధ్రువ్ జురెల్ (93)కు కొద్దిలో సెంచరీ చేజారింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ముంబయి జట్టు ఆఖరిదైన ఐదో రోజు 8 వికెట్లకు 329 పరుగులు చేసింది. ఆ జట్టులో తనుష్ కొటియన్ అజేయ శతకం (114 నాటౌట్) చేయగా, పృథ్వీ షా (76), మోహిత్ (51 నాటౌట్) అర్ధ శతకాలతో రాణించారు. అయితే, మ్యాచ్ ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో డ్రాగా ముగిస్తున్నట్లు ప్రకటించారు. డబుల్ సెంచరీతో మెరిసిన ముంబయి ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# ఉప్పల్ టీ20 టికెట్ల విక్రయాలు షురూ.. ఇలా బుక్ చేసుకోండి






**హైదరాబాద్ పెన్ పవర్:** అక్టోబర్ 12న ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియం వేదికగా భారత్- బంగ్లాదేశ్ మధ్య టీ20 మ్యాచ్ జరగనుంది. ఆ మ్యాచ్ టికెట్ల సేల్ శనివారం ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి పేటీఎం ఇన్‌సైడర్, వెబ్‌సైడర్ యాప్‌లో టికెట్ల విక్రయాలు మొదలయ్యాయి. ఆయా ప్లాట్ ఫామ్‌లలో అభిమానులు టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

**Q పద్ధతి.. వేచి ఉండాలి**

టికెట్లు బుక్ చేసుకునేందుకు కాస్త ఎక్కువ సమయం పట్టవచ్చు. అభిమానులు ఓపికతో వేచి ఉండాలి. టికెట్ల కనీస ధర రూ. 750 కాగా, గరిష్ట ధర రూ. 15 వేలుగా ఉంది. ఆన్‌లైన్‌లో టికెట్లు కొన్న వారు ఈ నెల 8 నుంచి 12 వరకు(ఉదయం 11 నుంచి రాత్రి 7 గంటలు) జింఖానా స్టేడియంలో ఫిజికల్ టికెట్లు తీసుకోవచ్చు. ఈ మ్యాచ్ టికెట్లు ఆఫ్‌లైన్‌లో నేరుగా అమ్మడం లేదు. గమనించగలరు.

# ఆదివారం డబుల్ ఎంటర్‌టైన్మెంట్.. ఒకే రోజు రెండు టీమిండియా మ్యాచ్ లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ వీకెండ్ క్రికెట్ అభిమానులకు డబుల్ ఎంటర్‌టైన్మెంట్ లభించనుంది. అందుకు కారణం ఆదివారం(అక్టోబర్ 6) ఒక్కరోజే రెండు టీమిండియా మ్యాచ్‌లు ఉండటం. టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్- పాక్ మహిళా జట్లు తలపడనుండగా, టీ20 సిరీస్ నేపథ్యంలో భారత్- బంగ్లాదేశ్ పురుషుల జట్లు పోటీపడనున్నాయి.అక్టోబర్ 06 నుంచి భారత్- బంగ్లాదేశ్ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. తొలి టీ20కు గ్వాలియర్ ఆతిథ్యమివ్వనుండగా, రెండో టీ20కు ఢిల్లీ, మూడో టీ20కి హైదరాబాద్ వేదికలుగా ఉన్నాయి. చివరి సారి ఈ ఇరు జట్లు 2024 టీ20 ప్రపంచకప్‌లో తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో భారత్ 50 పరుగులు తేడాతో బంగ్లాను మట్టికరిపించింది. టెస్ట్ సిరీస్‌లో ఓడిన బంగ్లా అందుకు ప్రతీకారం తీర్చుకోవాలని పట్టుదలతో ఉంది. దాంతో, హోరాహోరీ పోరు తప్పకపోవచ్చు.

**లైవ్ స్ట్రీమింగ్:** భారత్ - బంగ్లాదేశ్ టీ20 సిరీస్ టీవీలో స్పోర్ట్స్ 18 ఛానెల్‌తో పాటు జీటీవీలో ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి. డిజిటల్‌గా ఓటీటీ ప్లాట్ ఫామ్ జియో సినిమా యాప్‌లో, జియో వెబ్‌సైట్‌లో లైవ్ ఆస్వాదించవచ్చు.

**ఇండియా VS న్యూజిలాండ్**

భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత మహిళా టీ20 వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్‌లోనే పరాజయం పాలయ్యింది. శుక్రవారం జరిగిన గ్రూప్%-%ఎ తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో 58 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. తదుపరి అక్టోబర్ 06న ఆదివారం పాకిస్థాన్ జట్టుతో హర్మన్ సేన తలపడనుంది. దుబాయ్ వేదికగా జరగనున్న ఈ పోరులో టీమిండియా విజయం సాధిస్తే తప్ప టోర్నీలో ముందుకెళ్లే పరిస్థితులు లేవు.

**లైవ్ స్ట్రీమింగ్:** భారత్ - పాక్ ఆసక్తికర పోరు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో టెలికాస్ట్ అవుతుంది. డిస్నీహాట్ స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్ ఆస్వాదించవచ్చు.

**మాళవిక మోహనన్ ఈ డ్రెస్‌లో ఫ్యాషన్ గేమ్‌ను చంపింది**





**అవ్నీత్ కౌర్ ఈ అద్భుతమైన రూపాన్ని చవిచూసింది**



# కోలీవుడ్ లో తారక్.. ఎవరైతే బాగుంటుంది?

**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. ఇప్పుడు ఫుల్ జోష్ లో ఉన్నారు. కొరటాల శివ డైరెక్షన్ లో చేసిన దేవర పార్ట్-1 మంచి హిట్ అవ్వడంతో ప్రస్తుతం ఆ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్నారు. రీసెంట్ గా కొందరు సినీ ప్రముఖులతో పార్టీ కూడా జరుపుకున్నారు. పాన్ ఇండియా లెవెల్ లో విడుదలైన దేవర కోసం ప్రమోషన్స్ తో పాటు అన్ని విషయాల్లో తారక్ చాలా కష్టపడ్డారు. అందుకు తగ్గ ప్రతిఫలాన్ని అందుకుని ఇప్పుడు ఖుషీగా గడుపుతున్నారు. %సాశ్రీంశీ =ఘుం% - త్రిష రేర్ రికార్డ్! ఈ మ్యాటర్ తెలుసా? అదే సమయంలో తారక్ కొత్త చిత్రాలపై అందరూ డిస్కస్ చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆయన చేతిలో ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ తో పాటు వార్-2 ఉంది. త్వరలో ప్రశాంత్ నీల్ తో చేయాల్సిన మూవీ షూటింగ్ స్టార్ట్ కానుండగా.. వార్-2కు గాను ఇప్పటికే తన పార్ట్ ను తారక్ కంప్లీట్ చేశారని తెలుస్తోంది. దేవర సీక్వెల్ చేయాల్సి ఉన్నా.. అది సెట్స్ పైకి వెళ్లడానికి టైం పడుతుంది. అంతకుముందు ఓ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ తో తారక్ వర్క్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. %సాశ్రీంశీ =ఘుం% - హీరోలకు మాత్రమేనా బహుమతులు? కొద్ది రోజుల క్రితం చెన్నైలో జరిగిన దేవర ప్రెస్ మీట్ లో.. దర్శకుడు వెట్రిమారన్ తో డైరెక్ట్ తమిళ మూవీ చేయాలనుందని ఎన్టీఆర్ చెప్పారు. దాన్ని తెలుగులోకి డబ్ చేయాలని అన్నారు. వెట్రిమారన్ అంటే తనకు చాలా ఇష్టమని వెల్లడించారు. దీంతో వారి కాంబోలో మూవీ కచ్చితంగా ఉంటుందని అంతా భావిస్తున్నారు. అయితే రజినీకాంత్ జైలర్-2తో ఫుల్ బిజీగా ఉన్న తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్.. తారక్ కు రీసెంట్ గా స్టోరీ నెరేట్ చేశారని వార్తలు వస్తున్నాయి. %సాశ్రీంశీ =ఘుం% - ఈ వారం ఓటీటీ.. ట్రేండింగ్ లో డిఫరెంట్ సినిమాలు దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. తారక్ కు వెట్రిమారన్, నెల్సన్ లో ఎవరు కరెక్ట్ గా సెట్ అవుతారని డిస్కస్ చేసుకుంటున్నారు. అయితే వెట్రిమారన్ సినిమాలు.. తమిళ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విమర్శకుల ప్రశంసలు అందుకుంటాయి. అణచివేతకు సంబంధించిన కథల చుట్టూ తిరుగుతుంటాయి. తారక్ తెలుగు ఫ్యాన్స్ కు అలాంటి చిత్రాలు పెద్దగా నచ్చకపోవచ్చని, పాన్ ఇండియా లెవెల్ లో కూడా ఆకట్టుకోలేకపోవచ్చని కొందరు నెటిజన్లు చెబుతున్నారు. %సాశ్రీంశీ =ఘుం% - కొరటాల.. ముందే ఆ పని చేయాల్సిందిగా! అదే సమయంలో నెల్సన్ ఎన్టీఆర్ కు బెస్ట్ చాయిస్ అని మరికొందరు చెబుతున్నారు. యాక్షన్, కామెడీ, డ్రామా అన్నీ కలగలిపి నెల్సన్ సినిమాలు తీస్తారని.. కమర్షియల్ గా కూడా వర్కౌట్ అవుతాయని అంటున్నారు. కాబట్టి తారక్ తో నెల్సన్ మంచి మాస్ మూవీ తీస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇద్దరిలో పాజిటివ్స్ అండ్ నెగిటివ్స్ ఉన్నా.. బాక్సాఫీస్ పరిస్థితి బట్టి చూస్తే నెల్సన్ బెటర్ అంటున్నారు. మరి.. తారక్ ఫ్యూచర్ లో ఎవరితో వర్క్ చేస్తారో చూడాలి!!

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com